PRGI NO: TGTEL/25/A2356

# మేకార్తి దినపత్రిక

మంగళవారం 06-01-2026 | పేజీలు : 8 | వెల రు : 4/- | సంపుటి : 1 సంచిక : 126 | WWW.MEKARTHI DINAPATRIKA.COM

జర్నలిస్టులకు ఆహ్వానం
నూతనంగా ప్రారంభించిన
మేకార్తి దినపత్రిక పత్రికలో
అన్ని జిల్లాలలో స్టాఫర్లుగా,మండలాల్లో విలేకర్లుగా పనిచేయుటకు
జర్నలిస్టులు కావలెను
సంప్రదించాల్సిన నెంబర్స్
9014726022,6302041083

# ఒలింపిక్స్-2036






# నిర్వహణకు భారత్

## సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

వారణాసి: ఒలింపిక్స్-2036 క్రీడలను నిర్వహించేందుకు భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని ప్రధాన మంత్రి నరేంద్రమోదీ అన్నారు. గత పదేళ్లలో అంతర్జాతీయ క్రీడలకు భారత్ వేదికగా నిలిచిందన్నారు. వారణాసిలో 72వ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్ పోటీల ప్రారంభోత్సవంలో ప్రధాని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడారు. గత దశాబ్ద కాలంలో భారత్‌లో 20కిపైగా అంతర్జాతీయ క్రీడా పోటీలు నిర్వహించామని గుర్తుచేశారు. అండర్ - 17 ఫిఫా వరల్డ్‌కప్, హాకీ వరల్డ్ కప్, చెస్ టోర్నమెంట్ వంటి అంతర్జాతీయ ఈవెంట్లకు భారత్ విజయవంతంగా ఆతిథ్యం ఇచ్చిందన్నారు. 2030లో జరిగే కామన్వెల్త్ గేమ్స్ కూడా భారత్‌లోనే జరగనున్నాయని తెలిపారు. 2036లో ఒలింపిక్ క్రీడల కోసం భారత్ పూర్తిస్థాయిలో సన్నద్ధమవుతోందని చెప్పారు. భారత్ అభివృద్ధి వృత్తాంతాన్ని ప్రధాని మోదీ వాలీబాల్ ఆటతో పోల్చారు. ఏ విజయమైనా ఒక్కరి వల్ల సాధ్యం కాదనే విషయాన్ని ఈ క్రీడ తెలియజేస్తుందని, మన సమన్వయం, విశ్వాసం, జట్ల సంసిద్ధతపైనే మన విజయం ఆధారపడి ఉంటుందన్నారు. పేజీ 2లో ▶

# నల్లమల సాగర్‌పై

## సుప్రీంకోర్టులో 5న విచారణ..

### సీఎం రేవంత్ కసరత్తు




హైదరాబాద్: పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సుప్రీంకోర్టులో సోమవారం విచారణకు రానుంది. పేజీ 2లో ▶

- **సుప్రీంకోర్టులో విచారణ:** పోలవరం - నల్లమలసాగర్ లింక్‌పై తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్ సోమవారం విచారణకు రానుంది.
- **ముంబైలో భేటీ:** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వీతో ప్రత్యేకంగా సమావేశమై వ్యూహరచన చేశారు.
- **ప్రధాన అభ్యంతరం:** ఎటువంటి అనుమతులు లేకుండా ఏపీ ప్రభుత్వం ఈ లింక్ ప్రాజెక్టు పనులు, విస్తరణ చేపట్టడంపై తెలంగాణ అభ్యంతరం వ్యక్తం చేసింది.

# బుద్ధుడు అందరివాడు: మోదీ

### ప్రదర్శనను తిలకిస్తున్న ప్రధాని మోదీ



దిల్లీ: బుద్ధ భగవానుడి వివేకం, ఆయన చూపిన మార్గం యావత్ ప్రపంచానికి చెందుతుందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. 1898లో భారత్, నేపాల్ సరిహద్దులోని పిపరహ్వా వద్ద బయటపడిన బుద్ధ అవశేషాల అంతర్జాతీయ ప్రదర్శనను శనివారం ఆయన ప్రారంభించారు. "ద లైట్ అండ్ ద లోటస్: ద రెలిక్స్ ఆఫ్ ద అవేకన్డ్ వన్" అనే శీర్షికతో దక్షిణ దిల్లీలోని కిలా రాయ్ పిథౌరాలో ఈ ప్రదర్శన నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ గౌతమ బుద్ధుడు ప్రజలందరి సమైక్యతా సాధకుడన్నారు. "భారత దేశానికి సంబంధించినంత వరకూ బుద్ధ భగవానుడి అవశేషాలు కేవలం కళాఖండాలు మాత్రమే కావు.. అవి మన ఘనమైన వారసత్వ సంపద, నాగరికతలో భాగం" అని ప్రధాని పేర్కొన్నారు. పేజీ 2లో ▶

### ఎంజీనరేగా బచావో సంగ్రాం సమన్వయ కమిటీ సభ్యురాలిగా మంత్రి సీతక్క



దిల్లీ: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన వీబీ-జీరాంజీ చట్టాన్ని రద్దుచేసి మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని యథాతథంగా కొనసాగించాలన్న డిమాండ్‌తో కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళనకు సిద్ధమైందిజ. ఈ నేపథ్యంలో ఈనెల 10 నుంచి ఫిబ్రవరి 25వరకు దేశవ్యాప్తంగా పేజీ 2లో

### వినూత్న సంస్కరణలతో సంక్షమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా



అమరావతి: వినూత్న సంస్కరణలతో కొత్త పథకాలు అమలు చేస్తున్నామని ఏపీ సంక్షమశాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి అన్నారు. 2లో

### సీఎం రేవంత్‌కు 'నీటిపారుదల'పై కనీస అవగాహన లేదు: కేటీఆర్



హైదరాబాద్: సర్వ భ్రష్ట ప్రభుత్వానికి నాయకుడు సీఎం రేవంత్‌రెడ్డి అని భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ విమర్శించారు. "శాసనసభలో సీఎం మాట్లాడే భాష సరిగా లేదు. అజ్ఞానాన్ని కప్పిపుచ్చుకునేందుకే తిడుతున్నారు. వికృతమైన మాటలతో కేసీఆర్ స్థాయిని తగ్గించలేరు. ముఖ్యమంత్రికి నీటిపారుదల రంగంపై కనీస అవగాహన లేదు. దోచుకోవడం, దాచుకోవడం తప్పా ఏమీ తెలియదు. తెలంగాణ కోసం రేవంత్‌రెడ్డి ప్రాణాలు ఇస్తానంటున్నారు. ఇప్పటివరకు తీసిన ప్రాణాలు చాలు" అని కేటీఆర్ వ్యాఖ్యానించారు.

# కృష్ణా జలాలపై

## త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

హైదరాబాద్: కృష్ణా జలాలపై త్వరలో అన్ని విషయాలు మాట్లాడతానని ఏపీ ముఖ్యమంత్రి, తెదేపా అధినేత చంద్రబాబు అన్నారు. ఎన్టీఆర్ అభిమాన సంఘాల సమాఖ్య మాజీ అధ్యక్షుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ వికలాంగుల కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ పిన్నమనేని సాయిబాబా ఇటీవల గుండెపోటుతో మృతి చెందారు. సీఎం చంద్రబాబు ఆదివారం సాయంత్రం సికింద్రాబాద్‌లోని సాయిబాబా నివాసానికి వచ్చి కుటుంబ సభ్యులను పరామర్శించారు. హైదరాబాద్‌కు వచ్చిన ప్రతి సందర్భంలోనూ స్వాగతం పలికి, తెలుగుదేశం పార్టీకి విధేయుడుగా పనిచేసిన వ్యక్తిని కోల్పోవడం బాధాకరమని పేర్కొన్నారు. అయన చివరి శ్వాస వరకు పార్టీ కోసం పనిచేశారని కొనియాడారు.



# ఒక్క మాట అన్నందుకే..

### సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్



2లో

# సంపాదకీయం

## వస్త్రధారణ స్వేచ్ఛే.. మహిళా సాధికారతా?

మన దేశంలో వైద్య వృత్తిలో ఉన్న వారికి భారతీయ వైద్య మండలి డ్రెస్ కోడ్ నిర్ణయించింది. పురుషులైతే జీన్స్ ప్యాంట్, టీ షర్టులు వంటి ఫ్యాషనబుల్ దుస్తులు ధరించకూడదు. మహిళలైతే మితి మీరిన అలంకరణ చేసుకోకూడదు. గోళ్లు పెంచుకొని నెయిల్ పాలిష్ వేసుకోకూడదన్న నిబంధనలూ ఉన్నాయి. ఇందుకు కారణం లేకపోలేదు. రోగులకు వైద్యులపై గౌరవ భావం ఏర్పడాలి. వైద్యో నారాయణో హరిః అంటారు. అంటే వారిలో దేవుడిని మాత్రమే రోగులు చూడాలన్న ఉద్దేశంతో ఇలాంటి నియమ నిబంధనలు పెట్టారు. యాప్రాన్ ధరించి కనపడే వైద్యుల పట్ల మనకు తెలియకుండానే గౌరవ భావం ఏర్పడుతుంది.న్యాయమూర్తులకూ డ్రెస్ కోడ్ ఉంది. న్యాయమూర్తులను చూడగానే లేచి నిలబడి గౌరవించాలన్న ఉద్దేశంతో డ్రెస్ కోడ్ పెట్టి ఉంటారు. వస్త్రధారణ విషయంలో మాకు స్వేచ్ఛ లేదా అని న్యాయమూర్తులు, వైద్యులు వంటి ఉన్నత వృత్తుల్లో ఉన్నవారు చిట్టి పొట్టి దుస్తులు ధరిస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి..

నిండు సభలో ఒక మహిళ చీర లాగినందుకు మహాభారత సంగ్రామం జరిగింది. అది ద్వాపర యుగం. మహిళలు జన సమూహంలోకి వెళ్లినప్పుడు చీర కట్టుకుంటే మంచిది అన్నందుకు మాటల యుద్ధం జరుగుతోంది. ఇది కలియుగం! యుగ ధర్మంలో ఎంత తేడా! మహిళల వస్త్రధారణపై సినీ నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలపై ప్రస్తుతం తెలుగునాట మాటల యుద్ధం జరుగుతోంది. శివాజీ చేయరాని తప్పు చేసినట్టుగా కొంతమంది అభినవ కందుకూరి వీరేశలింగం పంతుళ్లు కొద్ది మంది మహిళల తరఫున వత్తాసు పలుకుతున్నారు. సమాజంలో అత్యధికులు శివాజీకి మద్దతుగా నిలిచారు. మొత్తంగా సోషల్ మీడియాలో ఇదొక ప్రధానాంశంగా మారింది. ఒక ప్రారంభోత్సవ కార్యక్రమానికి పొట్టి దుస్తులతో వచ్చిన సినిమా నటి నిధి అగర్వాల్ అభిమానుల అత్యుత్సాహం వల్ల ఇబ్బందిపడ్డారు. ఆ సంఘటనను దృష్టిలో ఉంచుకొని మహిళల వస్త్రధారణపై నటుడు శివాజీ కొన్ని వ్యాఖ్యలు చేశారు. జన సమూహంలోకి వెళ్లినప్పుడు సినిమా హీరోయిన్లు ఒళ్లు కనపడకుండా చీర కట్టుకుంటే హుందాగా ఉంటుందన్నది ఆయన అభిప్రాయం. సినిమా అంటేనే గ్లామర్ ఫీల్డ్. ప్రారంభోత్సవాలకు పెద్ద మొత్తంలో డబ్బు చెల్లించి హీరోయిన్లను పిలిచేది కూడా గ్లామర్‌తో వారు ప్రజలను ఆకర్షిస్తారనే. ఈ క్రమంలో కొన్ని అపశ్రుతులు చోటుచేసుకుంటున్నాయి. తాజాగా నిధి అగర్వాల్, సమంత వంటి వారు అభిమానుల అత్యుత్సాహంతో ఇబ్బందిపడ్డారు. దీంతో హీరోయిన్లు ఇబ్బంది పడకూడదంటే వస్త్రధారణ విషయంలో జాగ్రత్తగా ఉండాలని సినీ నటుడు శివాజీ ఉచిత సలహా ఇచ్చారు. అంతే... 'మేం ఎలాంటి దుస్తులు ధరించాలో చెప్పడానికి నువ్వెవరు?' అంటూ కొంత మంది సినిమా పరిశ్రమకు చెందిన మహిళలు మండిపడ్డారు. వారికి మద్దతుగా నాగబాబు, ప్రకాశ్‌రాజ్ వంటి అభినవ వీరేశలింగం పంతుళ్లు నోరు విప్పారు. 'వస్త్రధారణ విషయంలో మహిళలను కట్టడి చేయడం ఏమిటి? ఎటువంటి దుస్తులు ధరించాలో నిర్ణయించుకొనే హక్కు మహిళలకు లేదా?' అని మండిపడ్డారు. పురుషుల వక్ర, సంకుచిత దృష్టికి ఇదే నిదర్శనమని నిందించారు. మహిళా సాధికారత అంటే అంగాంగ ప్రదర్శనే అన్నట్టుగా శివాజీని విమర్శించినవాళ్లు మాట్లాడారు. దీంతో కందకు లేని దురద కత్తిపీటకు ఎందుకు? అని భావించిన శివాజీ ఇకపై తన నోటికి తాళం వేసుకుంటున్నట్టు ప్రకటించారు. ఈ మొత్తం ఎపిసోడ్‌లో ఎవరు తప్పు? ఎవరు ఒప్పు? అని తేల్చడం ఎలా?

**మారుతున్న కాలం...**

ద్వాపర యుగంలో ద్రౌపదిని నిండు సభకు ఈడ్చుకు వచ్చి దుర్యోధన, దుశ్శాసనులు వస్త్రాపహరణకు పాల్పడినందుకు మహాభారత సంగ్రామం జరిగిందని చదివాంఉవిన్నాం. ఒక మహిళను అవమానించినందుకు కౌరవులు మూల్యం చెల్లించుకున్నారు. ద్వాపర యుగంలోనైనా, కలియుగంలోనైనా మహిళలను అవమానించినవారు మూల్యం చెల్లించుకోక తప్పదని అనేక సంఘటనలు రుజువు చేశాయి. వర్తమానంలోకి వస్తే, మహిళల వస్త్రధారణ గత కొంత కాలంగా వివాదమవుతోంది. పురుషులను రెచ్చగొట్టే విధంగా కాకుండా మహిళలు నిండుగా దుస్తులు ధరించాలని కొంతమంది వ్యాఖ్యానించడం, దానిపై అభ్యుదయ మహిళలుగా చెప్పుకునే వారు మండిపడటం, వారికి మద్దతుగా అభినవ కందుకూరి వీరేశలింగం పంతుళ్లు గొంతెత్తడం చూస్తున్నాం. కాలానుగుణంగా మనుషుల జీవన విధానంలో మార్పులు వస్తున్నాయి. అందులో వస్త్రధారణ కూడా ఒకటి. ఆది మానవులు దుస్తులే ధరించలేదు. ఆ తర్వాత శరీరాన్ని కప్పుకోవడానికి ఆకులు, జంతు చర్మాలు కట్టుకొనేవారు. నాగరికత అభివృద్ధి చెందిన కొద్దీ వస్త్రధారణలో మార్పులు వచ్చాయి. వస్త్రధారణ అనేది నాగరికతకు చిహ్నంగా మారింది. మన దేశంలో పురుషులు పంచెలు కట్టుకోవడం, మహిళలు చీరలు కట్టుకోవడం సంప్రదాయంగా చాలా కాలం పాటు పరిఢవిల్లింది. ఈ క్రమంలో వృత్తులలో మార్పులు వచ్చాయి. మరింత సౌకర్యవంతంగా ఉండటంకోసం పురుషులు పంచెకట్టుకు స్వస్తి చెప్పి ప్యాంట్లు ధరించడం మొదలు పెట్టారు. మహిళలు కూడా ఉద్యోగాలు, వ్యాపారాలలో పురుషులతో సమానంగా ఎదిగారు. దీంతో వారి వస్త్రధారణలో కూడా మార్పులు వచ్చాయి. మహిళలైనా, పురుషులైనా సౌకర్యంగా ఉండటం కోసం వస్త్రధారణలో మార్పులు ఎంచుకున్నారు. ఇంత వరకు బాగానే ఉంది. ఇటీవలి కాలంలో కొంత మంది మహిళలు మరీ పొదుపుగా చిట్టి పొట్టి దుస్తులు ధరిస్తున్నారు. ఇది అడపా దడపా వివాదం అవుతోంది. వస్త్రధారణ వ్యక్తిగతం. ఎవరి ఇష్టం వారిది అనడంలో సందేహం లేదు. అయితే, సమాజంలోని స్థితిగతులు, మన దేశ సంస్కృతి సంప్రదాయాలను కొంచెమైనా పరిగణనలోకి తీసుకోవాలి.

**బాధ్యత ఎవరిది?**

సినీ నటుడు శివాజీని విమర్శించిన వారి విషయానికి వద్దాం! ప్రారంభోత్సవ కార్యక్రమాలకు వెళ్లే హీరోయిన్లు దుస్తుల విషయంలో జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం లేదా? మహిళలు వారికి ఇష్టమైన దుస్తులు ధరించవచ్చు. కాకపోతే బయటకు వెళ్లినప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. స్వీయ రక్షణ ఏర్పాటు చేసుకోవాలి అని నాగబాబు కూడా సెలవిచ్చారు. ఇలాంటి వారిని దృష్టిలో ఉంచుకొనే 'అడుసు తొక్కనేల కాలు కడగనేల' అనే సామెత వచ్చి ఉంటుంది. సినిమా అంటేనే గ్లామర్ ఫీల్డు. అందునా మహిళా నటులు బయటికొస్తే వారిని చూడటానికి జనం ఎగబడతారు. ప్రముఖ దర్శకుడు పూరీ జగన్నాథ్ మాటల్లో చెప్పాలంటే, ఫ్యాన్స్ అనేవాళ్లు కొన్ని సందర్భాలలో దారుణంగా వ్యవహరిస్తారు. హీరోలను కూడా ఇబ్బందులపాలు చేస్తారు. పిసికేస్తారు. అందుకే తనపైకి ఎగబడే ఫ్యాన్స్‌ను ప్రముఖ హీరో బాలకృష్ణ కొడుతుంటారని పూరీ జగన్నాథ్ అన్నారు. ఈ క్రమంలో హీరోయిన్ల పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. అలాంటప్పుడు నాగబాబు చెబుతున్నట్టుగా స్వీయ రక్షణ చేసుకోవాల్సింది హీరోయిన్లే కదా? జరగరానిది జరిగితే బాధ పడాల్సింది ఎవరు? అభిమానం ముసుగులో ఎవరైనా హద్దు మీరి ప్రవర్తిస్తే ఇబ్బందిపడేది ఎవరో నాగబాబు, ప్రకాశ్‌రాజ్‌లకు తెలియదా? జన సమూహంలోకి వెళ్లినప్పుడు చీర కట్టులో వెళితే మంచిదని సలహా ఇవ్వడం తప్పు ఎందుకవుతుంది? చిట్టి పొట్టి బట్టలతో కనపడిన హీరోయిన్లపైకి జనం ఎగబడి అది తొక్కిసలాటలకు దారితీస్తే పరిస్థితి ఏమిటి? తొక్కిసలాటలో ఏమైనా జరగొచ్చు కదా? మహిళా సాధికారత అంటే ఏమిటి? వస్త్రధారణ విషయంలో కట్టుబాటు అవసరమా? లేదా? స్వేచ్ఛ అంటే ఏమిటి? వంటి అంశాలు శివాజీ పుణ్యమా అని మళ్లీ చర్చనీయాంశం అయ్యాయి. సృష్టి ధర్మం కారణంగా మహిళలు శారీరకంగా పురుషులకంటే బలహీనులు అయితే అయి ఉండవచ్చునుగానీ, మిగతా విషయాలలో కాదు. సమాన అవకాశాలు కల్పిస్తే మహిళలు ఏ రంగంలోనైనా రాణిస్తారని చరిత్ర రుజువు చేసింది. పాలనలో కూడా పురుషులకు తాము ఏం తీసిపోమని అనేక మంది మహిళా నాయకులు రుజువు చేసుకున్నారు. ఇందిరాగాంధీ, మార్గరెట్ థాచర్, సిరిమావో బండారునాయకే వంటి శక్తిమంతమైన మహిళా నాయకులను చూశాం. అంతర్జాతీయంగా పేరొందిన కంపెనీలకు మహిళలు సారథ్యం వహిస్తున్నారు. అవకాశం లభించాలేగానీ మహిళలు సమర్థంగా పనిచేస్తారని అనేక సందర్భాలలో రుజువైంది. దురదృష్టవశాత్తు మహిళా సాధికారతకు నిర్వచనాన్ని కొందరు మార్చివేస్తున్నారు. వస్త్రధారణకు, మహిళా సాధికారతకు సంబంధం ఏమిటి? శరీర భాగాలను... అది స్త్రీలైనా, పురుషులైనా ప్రదర్శించడం వాంఛనీయమా? వస్త్రధారణలో విచ్చలవిడితనం సాధికారత, స్వేచ్ఛ ఎలా అవుతుంది? అదే నిజమైతే పర్యవసానాలకు కూడా సిద్ధం కావాలి కదా?

**సంస్కృతి.. సంబంధాలు!**

పాశ్చాత్య దేశాల సంస్కృతి వేరుఉ మన దేశ సంస్కృతి వేరు. అనాదిగా మనకంటూ ఏర్పరుచుకున్న సంస్కృతి, కట్టుబాట్లకు అలవాటుపడిన మనం అంగ ప్రదర్శన చేసే వారి పట్ల చులకనభావంతో వ్యవహరిస్తాం. అంతే కాదు, మన దేశంలో వృత్తులను బట్టి డ్రెస్ కోడ్ పెట్టుకున్నాం. బహిరంగ ప్రదేశాలలో ఎలా ఉండకూడదో నిర్ణయించుకున్నాం.

## వినూత్న సంస్కరణలతో సంక్షేమ, అభివృద్ధి పథకాలు: మంత్రి డోలా

మొదటి పేజీ తరువాయి

ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ బాధితులకు రూ.60 కోట్ల పెండింగ్ బకాయిలు చెల్లించామని వెల్లడించారు. పీఎం అజయ్ పథకం ద్వారా ఎస్సీ కాలనీల్లో అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పిస్తున్నట్లు వివరించారు. ఎన్ఎస్ఎఫ్‌డీసీ రుణాలు తీసుకున్నవారికి రూ.40 కోట్ల వడ్డీ మాఫీ చేశామని గుర్తుచేశారు. "చరిత్రలో ఎన్నడూ లేని విధంగా రూ.143 కోట్లతో అంబేడ్కర్ గురుకులాలు, సంక్షేమ వసతి గృహాలకు మరమ్మతులు చేశాం. రూ.60 కోట్లతో గురుకులాలు, వసతి గృహాల్లో ఆర్వో ప్లాంట్లు ఏర్పాటు చేసి విద్యార్థులకు సురక్షిత మంచినీరు అందిస్తున్నాం. రూ.105 కోట్లతో నూతన హాస్టళ్లు నిర్మిస్తున్నాం.

వైకాపా హయాంలో ఒక్క హాస్టల్ నిర్మించలేదు. కనీసం హాస్టళ్లకి మరమ్మతులు చేసిన పాపాన పోలేదు. గురుకులాలు, వసతి గృహాల్లో పారిశుద్ధ్యం పెంచేందుకు కొత్తగా శానిటరీ వర్కర్స్‌ను నియమిస్తున్నాం. ఐఐటీ, నీట్‌లో తృటిలో అవకాశం చేజారిన వారికి లాంగ్ టర్మ్ కోచింగ్ ఇస్తున్నాం. నర్సింగ్ విద్యార్థులకు ఉచితంగా జర్మనీ భాషలో శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించేందుకు చర్యలు చేపట్టాం. రాష్ట్రంలో 340 మంది ఎస్సీ, ఎస్టీ యువతకు సివిల్స్ ఉచిత కోచింగ్ అందిస్తున్నాం. దివ్యాంగుల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంద్రధనస్సు లాంటి 7 వరాలు ప్రకటించాం. దివ్యాంగులకు ఉచితంగా 1750 త్రీ వీలర్స్ పంపిణీ చేయనున్నాం. ట్రాన్స్‌జెండర్లకు గుర్తింపు కార్డులు, రేషన్ కార్డుల పంపిణీకి చర్యలు తీసుకుంటున్నాం" అని చెప్పారు.

## ఒక్క మాట అన్నందుకే.. సభను బాయ్‌కాట్ చేస్తారా?: హరీశ్‌పై కవిత ఫైర్

మొదటి పేజీ తరువాయి

సూర్యాపేట: అసెంబ్లీలో ప్రతిపక్షం లేకుండా కృష్ణానీటిపై ప్రభుత్వం అబద్ధాలు చెప్పిందని ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. సూర్యాపేటలో ఆమె విలేకర్లతో మాట్లాడుతూ తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావుపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.

**అది ఎవరి నిర్ణయం..?**

"వ్యక్తిగతంగా హరీశ్ రావును ఒక్క మాట అన్నందుకు అసెంబ్లీని బాయ్‌కాట్ చేస్తారా? ఆ అంశంపై వాకౌట్ చేస్తే తరువాత సభకు రావచ్చు కదా.. మిగతా బిల్లులపై చర్చ జరుగుతుంటే ప్రతిపక్షం ఉండొద్దా..? సభ నుంచి వాకౌట్ చేయాలనే నిర్ణయం హరీశ్ రావుదేనా? బీఆర్ఎస్ పార్టీలో హరీశ్ ఓ గుంపును తయారు చేస్తున్నారు. బాయ్‌కాట్ నిర్ణయం అధిష్ఠానానిదే అయితే.. అది మంచిది కాదు. బయట సభలు పెడుతూ.. చట్టసభల్లో మాట్లాడే అవకాశం వదులుకోవడం కరెక్ట్ కాదు. కృష్ణా పంపకాల్లో హక్కులు తగ్గించి హరీశ్ సంతకం ఎందుకు పెట్టారో చెప్పి పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ చేయాల్సింది. హరీశ్ ధనదాహం కోసమే జూరాల నుంచి శ్రీశైలానికి మార్పు చేశారు. హరీశ్ నిర్ణయాలతో సాగు నీటి ప్రాజెక్టులకు తీవ్రం నష్టం జరిగింది" అని కవిత విమర్శించారు.

"కేసీఆర్ తప్పులు చేశారనే వాదన తప్ప కృష్ణానది నీటి వాటాపై చర్చ లేదు. ఆల్మట్టి ఎత్తు పెంచుకుంటే ఉత్తరం రాసి వదిలేశారు. కృష్ణాపై చిత్తశుద్ధి ఉంటే ఎందుకు సమగ్ర చర్చ జరపడం లేదు. తుంగభద్ర, కృష్ణా నీటిపై కర్ణాటకతో పేచీ ఉంటే.. రెండు కాంగ్రెస్ ప్రభుత్వాలు ఎందుకు పరిష్కరించడం లేదు? గత ప్రభుత్వంపై నిందలు వేస్తూ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి సీఎం రేవంత్ ప్రయత్నిస్తున్నారు. చిత్తశుద్ధి ఉంటే కర్ణాటక అప్పర్ భద్ర ప్రాజెక్టు జాతీయ హోదాను తొలగించాలని, ఆల్మట్టి ఎత్తు తగ్గించాలని తీర్మానం చేయాలి" అని కవిత వ్యాఖ్యానించారు.

# కృష్ణా జలాలపై

### త్వరలో అన్ని విషయాలు మాట్లాడతా: ఏపీ సీఎం చంద్రబాబు

మొదటి పేజీ తరువాయి

సమైక్య రాష్ట్రంలో వికలాంగుల కమిటీ చైర్మన్ గా సేవలందించడం అభినందనీయమన్నారు. సాయిబాబా కుటుంబం చాలా సమస్యల్లో ఉన్నట్లు తెలిసిందని, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని చంద్రబాబు హామీ ఇచ్చారు. సాయిబాబా ఇంటి నుంచి తిరిగి వెళ్తుండగా.. తెలుగు రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల వివాదంపై మీడియా ప్రతినిధులు అడిగిన ప్రశ్నకు చంద్రబాబు స్పందించారు. త్వరలోనే అన్ని విషయాలు చెబుతానని పేర్కొన్నారు.

## ఆ కంటెంట్‌ను తొలగించి.. దానిని అప్‌లోడ్ చేసిన అకౌంట్లను సస్పెండ్ చేస్తాం: ఎక్స్



దిల్లీ: ఎలాన్ మస్క్‌కు చెందిన ప్రముఖ సామాజిక మాధ్యమ వేదిక 'ఎక్స్' కీలక ప్రకటన చేసింది. తమ వేదికపై పోస్టు చేసిన చట్టవిరుద్ధమైన కంటెంట్‌ను పూర్తిగా తొలగించడంతోపాటు.. వాటిని అప్‌లోడ్ చేసిన ఖాతాలను శాశ్వతంగా సస్పెండ్ చేస్తామని వెల్లడించింది. అవసరమైతే స్థానిక ప్రభుత్వాలతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపింది. ఈ మేరకు 'ఎక్స్ గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్' ఖాతా ద్వారా ఈ ప్రకటన విడుదల చేసింది.

అంతకుముందు తమ ఏఐ సేవలు గ్రోక్‌ను ఉపయోగించి అశ్లీల కంటెంట్ సృష్టించినవారిపై, నేరుగా అలాంటి వాటిని అప్‌లోడ్ చేసిన వారిపై ఒకే రకరమైన చర్యలు తీసుకుంటామని ఎలాన్ మస్క్ హెచ్చరించిన విషయం తెలిసిందే. అనంతరం గ్లోబల్ గవర్నమెంట్ అఫైర్స్ కూడా స్పందిస్తూ చట్టవిరుద్ధ కంటెంట్ ఉన్న ఖాతాలను సస్పెండ్ చేస్తామని హెచ్చరించింది. ఎక్స్ నియమాలకు సంబంధించిన లింక్‌ను కూడా షేర్ చేసింది.

గ్రోక్‌తో చట్టవిరుద్ధ కంటెంట్ సృష్టిస్తే కఠిన చర్యలు: ఎలాన్ మస్క్ హెచ్చరిక

ఎక్స్ వేదికపై స్థానిక చట్టాలకు విరుద్ధంగా అశ్లీల, అనుచిత కంటెంట్ పెరుగుతున్నట్లు భారత ప్రభుత్వం గుర్తించింది. ముఖ్యంగా గ్రోక్ ఏఐతో మహిళలపై అసభ్యకర చిత్రాలు సృష్టించి పోస్టులు చేసిన ఘటనలపై ఆందోళన వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలోనే జనవరి 2న ఎక్స్‌కు నోటీసులు జారీ చేసింది. గ్రోక్‌తో రూపొందించిన అసభ్య కంటెంట్‌ను తొలగించాలని, దీనిపై సమగ్ర నివేదిక ఇవ్వాలని దీనిలో పేర్కొంది. ఈ నేపథ్యంలోనే ఎక్స్ చర్యలు చేపట్టింది.

## ఒలింపిక్స్-2036 నిర్వహణకు భారత్ సన్నద్ధమవుతోంది: ప్రధాని మోదీ

మొదటి పేజీ తరువాయి

ఇందులో ప్రతి ఒక్కరి పాత్ర, బాధ్యత ఉంటుందని, వాటిని నెరవేర్చినప్పుడే మనం విజయం సాధిస్తామన్నారు.జనవరి 4 నుంచి 11 వరకు జరగనున్న ఈ జాతీయ వాలీబాల్ ఛాంపియన్‌షిప్‌లో దేశవ్యాప్తంగా 58 జట్లకు చెందిన వెయ్యికిపైగా క్రీడాకారులు పాల్గొంటున్నారు. ఈ పోటీలతో వారణాసి నగరం జాతీయ స్థాయి క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాలకు వేదికగా మారుతుందని వాలీబాల్ ఛాంపియన్‌షిప్ నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బుద్ధుడు అందరివాడు: మోదీ

మొదటి పేజీ తరువాయి

ఈ కార్యక్రమంలో పలువురు బౌద్ధ పండితులు, వివిధ దేశాల దౌత్యవేత్తలు, ప్రముఖులు పాల్గొన్నారు. దాదాపు 125 ఏళ్ల అనంతరం ఈ పవిత్ర అవశేషాలు భారత్‌కు తిరిగి వచ్చాయని ప్రధానమంత్రి అన్నారు. ఈ అవశేషాలు బౌద్ధ జనాభా అధికంగా ఉన్న వియత్నాం, థాయ్‌లాండ్ తదితర దేశాల్లో ప్రదర్శితమయ్యాయని తెలిపారు. భారతదేశం కేవలం బౌద్ధ అవశేషాల సంరక్షకురాలే కాదు, బౌద్ధ సంస్కృతిని సజీవంగా ముందుకు తీసుకువెళ్లే బాధ్యతనూ నిర్వర్తిస్తోందని చెప్పారు. బుద్ధుడు తన ప్రవచనాలను వినిపించడం కోసం ఉపయోగించిన పాలీ భాషకు తమ ప్రభుత్వం శాస్త్రీయ భాషగా ప్రత్యేకస్థాయి కల్పించిందన్నారు.

## వచ్చే ఏడాది మారిషస్ వేదికగా నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు

తెలుగు భాషా పరిరక్షణ, అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకుంటోన్న చర్యలు సరిపోవని, మరిన్ని చర్యలు తీసుకుని భాషను అభివృద్ధికి చర్యలు తీసుకోవాలని కోరారు. వచ్చే ఏడాది మారిషస్‌లో నాలుగో ప్రపంచ తెలుగు మహాసభలు జరపాలని తీర్మానించారు.

గుంటూరులో రెండో రోజు జరిగిన ప్రపంచ తెలుగు మహాసభల్లో పలువురు ప్రముఖులు, భాషాభిమానులు, సాహితీ వేత్తలు, ప్రజలు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఆంధ్ర సారస్వత పరిషత్ అధ్యక్షుడు గజల్ శ్రీనివాస్ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ఏపీ అసెంబ్లీ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య పాల్గొన్నారు. అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్, ప్రత్తిపాడు ఎమ్మెల్యే బి.రామాంజనేయులు, ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. తెలుగుభాష ప్రస్తుత పరిస్థితిని తెలియజేస్తూనే.. భాషాభివృద్ధికి ప్రభుత్వం, ప్రజలు తీసుకోవాల్సిన చర్యలను సూచిస్తూ ప్రసంగించారు. తెలుగు భాషాభివృద్ధి సహా తెలుగు సంస్కృతి సంప్రదాయాలను భావితరాలు కొనసాగించాల్సిన ఆవశ్యకతను చింతకాయల అయ్యన్న పాత్రుడు వివరించారు. ఇతర దేశాల్లో ఉండేవారే మన పండుగలను ఘనంగా జరుపుకొంటున్నారని, తెలుగు రాష్ట్రాల్లోని వారే తెలుగు పండుగలను మరచిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నూతన సంవత్సర వేడుకలను మాత్రం రాత్రంతా ఘనంగా చేసుకుంటున్న ప్రజలు.. ఆ స్థాయిలో ఉగాది, దసరా, సంక్రాంతి పండుగలను ఘనంగా నిర్వహించుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పండుగలను ఘనంగా నిర్వహించుకోవడం ద్వారా తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పదనాన్ని ప్రపంచానికి చాటాలని సూచించారు.

పిల్లలకు మాతృభాష తప్పనిసరిగా నేర్పించాలి: జస్టిస్ జయసూర్య

తల్లిదండ్రులు తమ పిల్లలకు మాతృభాష తెలుగును తప్పని సరిగా నేర్పించాలని హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ఎన్.జయసూర్య కోరారు. కొందరు తెలుగు భాషను విస్మరిస్తూ ఆంగ్ల భాషను ప్రోత్సహిస్తున్నారని.. ఇది సరికాదని పేర్కొన్నారు. ఆంగ్లం నేర్చుకోవచ్చు... కానీ మాతృభాష తెలుగును ఎప్పటికీ విస్మరించకూడదని సూచించారు. మాతృభాషను అందరూ ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్న ఆయన.. తెలుగు పరిరక్షణకు అందరూ నడుం బిగించాలని పిలుపునిచ్చారు.

# నల్లమల సాగర్‌పై

## సుప్రీంకోర్టులో 5న విచారణ..

మొదటి పేజీ తరువాయి

ఈ నేపథ్యంలో సీనియర్ న్యాయవాది అభిషేక్ సింఘ్వితో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, జలవనరులశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి.. ముంబయిలో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం తరఫున సమర్థమైన వాదనలు వినిపించాలని న్యాయ నిపుణులకు సూచించారు. అవసరమైన అన్ని ఆధారాలను సిద్ధంగా ఉంచుకోవాలని నీటిపారుదలశాఖ అధికారులను అప్రమత్తం చేశారు.అనుమతులు లేకుండా పోలవరం నుంచి బనకచర్ల లేదా నల్లమలసాగర్‌కు లింక్ చేసేందుకు ఏపీ ప్రభుత్వం చేపడుతున్న విస్తరణ పనులను నిలిపివేయాలని కోరుతూ తెలంగాణ ప్రభుత్వం సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేసింది. తక్షణమే ఈ పనులు ఆపేలా ఆదేశించాలని కోరింది. పోలవరం ప్రాజెక్టు విస్తరణ పనులు చేపట్టడం చట్టబద్ధం కాదని, తెలంగాణ అభ్యంతరాలను పరిగణనలోకి తీసుకోకుండా ప్రీ ఫీజిబులిటీ రిపోర్టులను కేంద్ర ప్రభుత్వం పరిశీలించటం సమంజసం కాదని అభ్యంతరం తెలిపింది. ఈ అంశాల్లో కేంద్ర జలసంఘం, కేంద్ర జలశక్తిశాఖ, గోదావరి నదీ యాజమాన్య బోర్డులకు స్పష్టమైన ఆదేశాలివ్వాలని కోరింది. కేంద్ర జలసంఘం మార్గదర్శకాలకు విరుద్ధంగా ఏపీ డీపీఆర్ తయారీకి సిద్ధపడుతోందని, వెంటనే ఈ చర్యలను ఆపాలని కోరింది. ఏపీ తలపెడుతున్న ఈ విస్తరణ ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులు ఇవ్వకుండా, కేంద్రం నుంచి ఎలాంటి ఆర్థిక సాయం అందించకుండా తగిన ఆదేశాలు ఇవ్వాలని పిటిషన్‌లో ప్రస్తావించింది.

## ఎంజీనరేగా బచావో సంగ్రాం సమన్వయ కమిటీ సభ్యురాలిగా మంత్రి సీతక్క

మొదటి పేజీ తరువాయి

'ఎంజీనరేగా బచావో సంగ్రాం' ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనుంది. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించేందుకు ఏఐసీసీ అధిష్ఠానం 9 మంది సభ్యులతో జాతీయస్థాయిలో సమన్వయ కమిటీని ఏర్పాటుచేసింది. సీనియర్ నేత అజయ్ మాకెన్ సమన్వయకర్తగా వ్యవహరించే ఈ కమిటీలో సభ్యురాలిగా తెలంగాణ పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి సీతక్క నియమితులయ్యారు. మాజీ కేంద్రమంత్రి జైరాంరమేష్, మాజీ ఎంపీలు సందీప్ దీక్షత్, ఉదిత్‌రాజ్, కర్ణాటకమంత్రి, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గే కుమారుడు ప్రియాంక్‌ఖర్గే, ఝూర?ండ్ గ్రామీణాభివృద్ధిశాఖ మంత్రి దీపికా పాండేసింగ్, రాజీవ్‌గాంధీ పంచాయతీరాజ్ సంఘటన్ ఛైర్‌పర్సన్ సునీల్‌పన్వర్, యూత్‌కాంగ్రెస్ ఇన్‌ఛార్జి మనీష్‌శర్మలు ఇందులో సభ్యులుగా నియమితులయ్యారు.

# రోడ్ సురక్ష అభియాన్/రహదారి భద్రత అభియాన్ కార్యక్రమం

మేకార్తి దినపత్రిక జనవరి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కమిషనర్ ఆఫ్ పోలీస్ సిద్దిపేట ఆదేశానుసారం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రోడ్ సురక్ష అభియాన్/ రహదారి భద్రత అభియాన్ ప్రోగ్రాంలో భాగంగా సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ సిద్దిపేట పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల విద్యార్థులకు రోడ్డు భద్రత మరియు ట్రాఫిక్ రూల్స్ గురించి చెప్పడం జరిగింది.మైనర్ డ్రైవింగ్ ప్రమాదకరం మరియు చట్ట ప్రకారం నేరం రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి మానవ తప్పిదం వల్లే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయి.రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలి.విద్యార్థిని విద్యార్థులు నేర్చుకున్న ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనల గురించి తల్లిదండ్రులకు తెలియపరచాలని సూచించారు.సిద్దిపేట ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ పోలీస్ కమిషనర్ ఆదేశానుసారం విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, రోడ్డు నిబంధనల గురించి అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు.విద్యార్థి దశ నుండి ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తే ప్రమాదాలు నివారించవచ్చని సూచించారు. మైనర్లు ఎట్టి పరిస్థితుల్లో కూడా వాహనాలు నడపవద్దని తెలిపారు. మరియు కారణము లేని మరణం ఒక రోడ్డు ప్రమాదం మాత్రమే వాహనదారులు తప్పకుండా రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి రోడ్డు ఇరువైపులా ఏర్పాటుచేసిన సైనింగ్ బోర్డ్స్ సూచనలు సలహాలు పాటిస్తూ సేఫ్టీ గా డ్రైవింగ్ చేసి క్షమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. వేగంగా వెళ్లే వాహనానికి, సాధారణ స్పీడ్ తో వెళ్లే వాహనానికి తేలిక 15 నిమిషాలు మాత్రమే తేడా ఉంటుందని తెలిపారు.మోటార్ సైకిల్ వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని, కారు నడిపేటప్పుడు సీటు బెల్టు ధరించాలని సూచించారు.రోడ్డు ప్రమాదాల నివారణ గురించి ప్రతి సంవత్సరం భద్రత వారోత్సవాలు ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం



జరుగుతుందని తెలిపారు. వాహనదారులు ప్రజలలో మార్పు వచ్చినప్పుడు మాత్రమే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయని తెలిపారు. రోజురోజుకు వాహనాల రద్దీ పెరుగుతుందని దాన్ని దృష్టిలో ఉంచుకొని సేఫ్టీ సెక్యూరిటీగా డ్రైవింగ్ చేయాలని సూచించారు. రాంగ్ రూట్లో ఎట్టి పరిస్థితుల్లో వాహనం నడపవద్దని తెలిపారు. పార్కింగ్ ప్రదేశాలలో వాహనాలు పార్కు చేసుకోవాలని రోడ్డుకు అడ్డదిడ్డంగా వాహనాలు పార్కు చేయవద్దని తెలిపారు.జరిమానా ఫైన్లు వేయడం మా అభిమతం కాదని ప్రమాదాల నివారణ గురించి రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై మాత్రమే జరిమానాలు విధించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి వాహనదారుడు రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు.ట్రాఫిక్ నిబంధనలకు సంబంధించిన సిగ్నల్స్ మరియు రోడ్డు నిబంధనలు, ట్రాఫిక్ నిబంధనలు, సిగ్నల్స్ ఎలా ఉంటాయి, ఎలా పాటించాలి అనే అంశంపై ట్రాఫిక్ సిగ్నల్ చూపిస్తూ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సునీత, వైస్ ప్రిన్సిపాల్, చీజజ ఇంచార్జ్ కృష్ణయ్య మరియు కానిస్టేబుల్ అఖిల్, పాల్గొన్నారు.

# సమాచార హక్కు చట్టం సాధన కమిటీ జిల్లా కార్యదర్శిగా చంద్రమౌళి నియామకం

మే కార్తీ దినపత్రిక జనవరి 05 సిరిసిల్ల మండలరిపోర్టర్ మహిపాల్



సమాచార హక్కు చట్టం సాధన కమిటీ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శిగా గోడిసెలచంద్రమౌళి ని నియమిస్తూ జాతీయ చైర్మన్ వ్యవస్థాపకుడు డాక్టర్ చంటి ముదిరాజ్ ఉత్తర్వులు జారీ చేశారు రాజన్న సిరిసిల్ల జిల్లా రగుడుకు చెందిన చంద్రమౌళి నియామకం పట్ల రఘుడు గ్రామస్తులు మరియు మిత్రులు అన్ని సంఘాల కుల బాంధవులు హర్షం వ్యక్తం చేశారు

# గ్రామానికి సరిపడే మొక్కలు పెంచాలి.



మేకార్తి దినపత్రిక జనవరి 5
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

కొమురవెల్లి మండలం రసులాబాద్ గ్రామంలో కొమురవెల్లి ఎంపీడీవో గ్రామాన్ని సందర్శించి గ్రామంలో నర్సరీ లో గ్రామానికి సరిపడే మొక్కలు పెంచాలని సర్పంచ్ పచ్చిమడ్ల అనూష స్వామి గౌడ్ మరియు సెక్రటరీ
కి సూచనలు ఇచ్చారు కొమురవెల్లి టు ఐనాపూర్ వెళ్లే రోడ్డు మార్గమధ్యలో గ్దుర్గమ్మ గుడి సమీపంలో కల్వర్టు కొద్దిరోజుల క్రితం వేసిన రోడ్డు ఆర్ఎంబి రోడ్డు బ్రిడ్జికి సమానంగా ఉన్నందున అక్కడ ప్రమాదం పొంచి ఉన్నందున గ్రామపంచాయతీ పాలకవర్గం తీర్మానం చేసి అక్కడ ఇరుపక్కల వాళ్ళు నిర్మించడాని మరియు చుట్టూ రైలింగ్ నిర్మించడానికి తీర్మాంచడం జరిగింది. అట్టి పనిని ప్రారంభించిన దాన్ని సందర్శించిన ఎంపీడీవో ఇలాంటి ప్రమాదవశాత్తు ఉన్న వాటిని ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు జరగకుండా వెంటనే తగు చర్యలు తీసుకోవాలని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ సుదర్శన్ మాజీ సర్పంచ్ స్వామి గౌడ్ వార్డు సభ్యులు మల్లేశం బౌధూర్ మంజుల పరశురాములు మరియు గ్రామ ప్రజలు అశోక్ కిరణ్ శ్రీనివాస్ ఐలేని మహిపాల్ సంతోష్ గ్రామ సిబ్బంది రాజు గ్రామ ప్రజలు యువకులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా నియమాలను ప్రతి ఒక్కరు పాటించాలి

**– కనువిప్పు కళాబృందంలో మద్దూర్ ఎస్ఐ అసిఫ్**

మేకార్తి దినపత్రిక జనవరి 5
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



సిద్దిపేట జిల్లా కలెక్టర్ మరియు జిల్లా పోలీస్ కమిషనర్ ఎస్ ఎమ్,విజయ్ కుమార్ ఆదేశాల మేరకు జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి బిజ్జురి రవికుమార్ తెలంగాణ సాంస్కృతిక సారధి సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి మద్దూర్ పోలీస్ స్టేషన్ పరిధి మర్మాముల గ్రామంలో సర్పంచ్ సుందరగిరి సత్యనారాయణ పాల్గొనగా కనువిప్పు కళాబృందం ద్వారా ప్రజలను చైతన్య పరచగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చేర్యాల మండల ఎస్ఐ నవీన్ హాజరై మాట్లాడుతూ,మంత్రాలు తంత్రాలు అంటూ మూఢనమ్మకాలు నమ్మవద్దని,మూఢనమ్మకాలు నమ్మి ఒకరిపై ఒకరు దాడులు చేసుకొని శాంతి భద్రతలకు విఘాతం కలిగించవద్దని ప్రజలకు సూచించారు, ఏదైనా సమస్య ఉంటే నేరుగా పోలీస్ స్టేషన్ కు రావాలని ఇరు వర్గాలను పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తామని తెలిపారు,గ్రామాలలో గల్లీలల్లో సీసీ కెమెరాల ఏర్పాటు గురించి ప్రజలు, వ్యాపారస్తులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు సీసీ కెమెరాలు 24 గంటలపాటు ప్రజలకు సెక్యూరిటీని ఇస్తాయని తెలిపారు,మానవ తప్పిదం వల్లే సైబర్ నేరాలు ఎక్కువగా జరుగుతున్నాయని బ్యాంకు అధికారులు అని ఫోన్ చేస్తే నమ్మవద్దు అని అకౌంట్ డీటెయిల్స్ పర్సనల్ గుర్తుతెలియని వ్యక్తులకు షేర్ చేయవద్దు అని ఏదైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కాల్ చేసి ఫిర్యాదు చేయాలని తెలిపారు.యువత బెట్టింగ్ లకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని ఆన్లైన్ గేమ్స్ ఆడి మీరు మీ కుటుంబాలను రోడ్డున పడవేయవద్దని కోరారు చిన్న చిన్న విషయాలకు ఆత్మహత్య చేసుకుని జీవితాలు నాశనం చేసుకోవద్దు అని మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ రోడ్డు నిబంధనలు ట్రాఫిక్ నిబంధనలు పాటించి వాహనాలు నడిపి క్షమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడాలని సూచించారు, యువత గంజాయి ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడొద్దని విలువైన జీవితాలు ఆగం చేసుకోవద్దని కోరారు,తల్లిదండ్రులు వారి పిల్లలకు బాధ్యత నేర్పించాలని ప్రజలను కోరారు,ఈ కార్యక్రమంలో సిద్దిపేట పోలీస్ కనువిప్పు బృందం,బాలు,రాజు, తిరుమల,తెలంగాణ సారధి కవి గాయకులు పిన్నింటి రత్నం,సనువాల కనకయ్య,గెంటె హరిప్రసాద్,పన్నీరు శ్రీనివాస్,ఎల్ల సిద్దులు, తదితరులు గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

# వడియారం గ్రామం వద్ద మైనంపల్లి హనుమంతరావు, చెరుకు శ్రీనివాస్ రెడ్డికి ఘన స్వాగతం.

మేకర్తి దినపత్రిక జనవరి 05 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.




చేగుంట మండలం వడియారం గ్రామం వద్ద మల్కాజ్గిరి మాజీ శాసనసభ్యులు మైనంపల్లి హనుమంతరావు గారు మరియు మన ప్రియతమ నాయకులు, దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి గారికి మెదక్ జిల్లా డిసిసి అధ్యక్షులు ఆంజనేయులు గౌడ్ గారికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా పూలమాలలు వేసి, శాలువాలతో సత్కరించి నాయకుల పట్ల తమ అభిమానాన్ని వ్యక్తం చేశారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారంలో నాయకుల కృషి అభినందనీయమని స్థానిక నాయకులు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో పార్టీని గ్రామస్థాయి నుంచి మరింత బలోపేతం చేయడానికి అందరూ కలిసికట్టుగా పనిచేయాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# అమెరికాలో తెలుగు యువతి హత్య

**– ఇండియాకు పరారైన నిందితుడు అర్జున్ శర్మ**
**– తమిళనాడులో అరెస్ట్**

మేకార్తి దినపత్రిక జనవరి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

అమెరికాలో తెలుగు యువతి నిహారిక హత్య కేసులో కీలక పరిణామం చోటుచేసుకుంది. నిహారికను హత్య చేసిన అనంతరం భారత్‌కు పరారైనట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న అర్జున్ శర్మను తమిళనాడులో ఇంటర్‌పోల్ పోలీసులు అరెస్టు చేశారు. ఈ ఘటన అంతర్జాతీయ స్థాయిలో సంచలనం రేపింది.అమెరికాలో నిహారిక హత్యకు గురైన తర్వాత కేసు తీవ్రతను దృష్టిలో పెట్టుకున్న అక్కడి పోలీసులు,ఇంటర్‌పోల్ సహకారంతో నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. దర్యాప్తులో భాగంగా అర్జున్ శర్మ భారత్‌కు పారిపోయినట్టు గుర్తించిన అధికారులు,అతని కదలికలను ట్రాక్ చేసి తమిళనాడులో అదుపులోకి తీసుకున్నారు.ఇంటర్‌పోల్ రెడ్ కార్నర్ నోటీసు ఆధారంగా ఈ అరెస్ట్ జరిగినట్లు సమాచారం.ప్రస్తుతం నిందితుడిని కస్టడీలోకి తీసుకున్న పోలీసులు, అతడిని అమెరికాకు అప్పగించే ప్రక్రియపై కసరత్తు చేస్తున్నారు.ఈ మేరకు చట్టపరమైన చర్యలు ప్రారంభమయ్యాయి.ఈ కేసు తెలుగు





రాష్ట్రాలతో పాటు ప్రవాస తెలుగు సమాజంలో తీవ్ర ఆందోళనకు కారణమైంది. నిహారికకు న్యాయం జరగాలని,నిందితుడికి కఠిన శిక్ష పడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.

# వాల్మీకి బోయ సంఘం

**– నూతనంగాఎన్నికైన సర్పంచ్ వార్డ్ మెంబర్ కు ఘన సన్మానం**



మేకార్తి దినపత్రిక జనవరి 5 గంభీరావుపేట మండల రిపోర్టర్

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ మల్లు గారి పద్మ నర్స గౌడ్ మరియు 3వార్డ్ మెంబర్ ఎగదండి స్వామిని ఘనంగా శాలువాలతో సన్మానించి స్వీట్లు తినిపించినారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని మీ సంఘానికి అభివృద్ధిలో ముందు ఉంటానని గ్రామ ప్రజలు మరి వాల్మీకి సంఘ సభ్యులు సోదరులు నన్ను భారీ మెజార్టీతో గెలిపించినందుకు మీకు కృతజ్ఞతలు తెలుపుతున్నానని అన్నారు ఈ కార్యక్రమంలో వాల్మీకి బోయ సంఘం అధ్యక్షులు మండ్ల బాలరాజ్ ఉపాధ్యక్షులు మండ్ల రాములు క్యాషియర్ మండ్ల భారత్ మరియు మండ్ల లక్ష్మణ్ గుడ్ల స్వామి చీకోటి నవీన్ దన్నపునారాయణ దన్న రామచంద్రం మండ్ల మనోజ్ మండ్లసాకేత్ మండ్ల కిష్టయ్య బోండ్ల నవీన్ పేరుక పెంటయ్య మండ్ల లింగం చికోటి లక్ష్మ గుడ్ల పద్మ గుడ్ల నాయకవ్వమొదలుకు సంఘ సభ్యులు పాల్గొన్నారు

# సిద్ధిపేట జిల్లాలో అవగాహన కార్యక్రమాలు.

**– ప్రెసెంటేషన్ హై స్కూల్ విద్యార్థుల ప్రతిభకు పురస్కారాలు.**




మేకార్తి దినపత్రిక జనవరి5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట జిల్లా స్థాయిలో ూముఃు ూఅటవ ఝుజూజూఅశ్రీఎ నిర్వాహకుడు శ్రీకాంత్ వారి ఆధ్వర్యంలో డ్రగ్స్ వినియోగం, డ్రంక్ అండ్ డ్రైవ్, డిజిటల్ ట్రాప్స్ అంశాలపై విస్తృత అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయిలో డాన్స్, స్కిట్ (డ్రామా), డ్రాయింగ్ పోటీలు నిర్వహించగా మొత్తం 15 పాఠశాలలు పాల్గొన్నాయి. ఈ పోటీలలో చేరియాల్ ప్రెసెంటేషన్ హై స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను చాటుతూ విశేష విజయాలు సాధించారు. డాన్స్ విభాగంలో ప్రథమ స్థానం, డ్రాయింగ్ విభాగంలో ద్వితీయ స్థానం, డ్రామా విభాగంలో తృతీయ స్థానం సాధించి బహుమతి నగదుతో పాటు ప్రశంసలు అందుకున్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ రెవ. జ్యోతి విద్యార్థులను అభినందిస్తూ, ఇలాంటి అవగాహన కార్యక్రమాలు విద్యార్థుల్లో సామాజిక బాధ్యత, క్రమశిక్షణ, సృజనాత్మకతను పెంపొందిస్తాయని తెలిపారు. ఉపాధ్యాయుల సహకారం, విద్యార్థుల కృషి వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు.కార్యక్రమ నిర్వాహకుడు శ్రీకాంత్ మాట్లాడుతూ, యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి ఆరోగ్యకరమైన, సంతోషకరమైన జీవితాన్ని గడపాలని సూచించారు.పాఠశాల బయాలజీ ఉపాధ్యాయులు బిక్షపతి విద్యార్థులను ముందుండి నడిపించారు.

# తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ (టీఆర్టీఎఫ్) 2026 క్యాలెండర్ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్

**– ఎస్ ఎస్ సి పబ్లిక్ పరీక్షల్లో రాజన్న సిరిసిల్ల జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలి**

**– జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్**

మేకార్తి దినపత్రిక, జనవరి 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి



తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ 2026 వాల్ క్యాలెండర్ ను మరియు టేబుల్ క్యాలెండర్ ను ఈరోజు గౌరవ రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ గారి చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరీమ అగర్వాల్ గారు ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ... జిల్లాలోని ఉపాధ్యాయులంతా పదవ తరగతి విద్యార్థుల సిలబస్ ను తొందరగా పూర్తిచేసి పరీక్షలకు ప్రిపరేషన్ ప్రారంభించి, ఈ సంవత్సరం మార్చి నెలలో జరగబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో రాష్ట్రంలోనే మన జిల్లాను అగ్రగామిగా నిలపాలని అందుకు ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు ప్రత్యేక చొరవ చూపాలని కోరారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, బోయన్న గారి నారాయణలు మాట్లాడుతూ... గత సంవత్సరం కంటే భిన్నంగా ఈసారి పదవ తరగతి విద్యార్థుల కోసం విద్యాశాఖ అదనపు సమయాన్ని కేటాయించడం జరిగింది అని సీబీఎస్సీ తరహాలో విద్యార్థుల ప్రిపరేషన్ కి సమయం ఇవ్వడం వల్ల విద్యార్థుల యొక్క మానసిక ఆందోళన తొలగి ఉత్తమ ఫలితాలు సాధిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్టిఎఫ్ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్న గారి నారాయణ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోతుగంటి రమేష్, కోనరావుపేట మండల అధ్యక్షుడు గాజంగి విష్ణు,రాష్ట్ర కౌన్సిలర్ మామిడాల రమేష్, తంగళ్ళపల్లి మండల అధ్యక్షుడు బూట్ల శ్రీనివాస్, ఎల్లారెడ్డిపేట మండల అధ్యక్షులు గుగులోతు రమేష్ నాయక్, ప్రధాన కార్యదర్శి పులి ప్రవీణ్ కుమార్,రాష్ట్ర కౌన్సిలర్లు గోలి రాధకిషన్, ఇప్పకాయల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు

# ఉద్యమనాయకుడు బద్ది హేమంత్ కుమార్ అస్తమయం.

మేకార్తి దినపత్రిక, జనవరి 05 ప్రతినిధి



మలిదశ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం జరిగిన ఉద్యమంలో మహారాష్ట్ర నుండి ప్రత్యక్షంగా పరోక్షంగా పోరాటం చేసిన వారిలో బద్ది హేమంత్ కుమార్ అగ్రగణ్యులు. అప్పుడు టిఆర్ఎస్ ముంబాయి అధ్యక్షునిగా , తెలంగాణ లింక్ అనే తెలుగు వీక్లీ న్యూస్ కు ఎడిటర్ గా విశిష్ట సేవలు అందించారు. అయితే తెలంగాణ రాష్ట్రం లోని కోరుట్ల కు చెందిన ఆయన న్యూ ముంబాయిలోని నెరూల్ లో నివాసం ఉండేవారు. అనేక బహుజన ఉద్యమాలకు కార్మిక సంఘాల ఉద్యమాలకు నాయకత్వం వహించి ముంబాయిలో తనకంటూ ఒక ప్రత్యేకతను సంపాందించుకున్నారు. తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి_.సి.ఆర్ గారితో సన్నిహిత సంబందాలు కలిగి ఉండి అనేక మందికి తన లేవల్లో సహాయ సహకారాలు అందించారు. కాగా గత కొన్ని సంవత్సరాల నుండి అనారోగ్యంతో బాధపడుతూ కిడ్నీ సంబందిత వ్యాదితో ఈ రోజూ ఉదయం కోకిలా బెన్ హాస్పిటల్ ఆందేరిలో కన్నుమూసారు. తన సేవలు బహుజన నాయకులు అందిరికీ ఒక ఆదర్శం అని బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ అధ్యక్షులు దేవానంద్ నాగెల్ల ఈ సందర్భంగా ఒక ప్రకటలో తెలిపారు.

పంపిస్తున్నాము దేవానంద్ నాగెల్ల. అధ్యక్షులు
బహుజన సాహిత్య అకాడమీ మహారాష్ట్ర శాఖ.

# సిరిసిల్ల జిల్లా ఆస్పత్రిలోఘోరం.. రోగుల అన్నంలో పురుగులు!..

మే కార్తి దినపత్రిక జనవరి 05 సిరిసిల్ల



రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో దారుణం వెలుగు చూసింది. రోగులకు ప్రాణం పోయాల్సిన చోట, వారి ఆరోగ్యంతో చెలగాటం ఆడుతున్న వైనం బయటపడింది. ఆసుపత్రిలో రోగులకు వడ్డించిన మధ్యాహ్న భోజనంలో పురుగులు దర్శని ఇవ్వడం కలకలం రేపింది. ప్రభుత్వ నిబంధన ప్రకారం రోగులకు పోషక విలువలతో కూడిన నాణ్యమైన ఆహారం అందించాల్సి ఉండగా క్షత్ర స్థాయిలో పరిస్థితి అందుకు విరుద్ధంగా ఉంది. రోగులకు వడ్డించిన అన్నంలో తెల్లటి పురుగులు కనిపించడంతో వారు ఒక్కసారిగా షా కు గురయ్యారు. తిన్న అన్నం కాస్త కడుపులో వికటించి మరిన్ని రోగాల బారిన పడతామని బాధితులు ఆవేద వ్యక్తం చేస్తున్నారు. అన్నంలో పురుగులు ఉన్న దృశ్యాలు కొందరు రోగులు బంధువులు తమ సెల్ఫోన్లో చిత్రీకరించారు. ఈ వీడియోలు కాస్త సోషల్ మీడియాలో వైరల్ గా మారడంతో జిల్లా వ్యాప్తంగా చర్చ నియమంశమైనది. ప్రభుత్వం రోగుల భోజనం కోసం కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న, కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వల్ల ఇలాంటి ఘటనలు పునర్వృతమవుతాయని స్థానికులు మండిపడుతున్నారు. ఇలాంటి తిండి పెట్టి ఉన్న రోగాన్ని పెంచుతున్నారా? ఉంటూ నిలదీశారు. ఉన్నత అధికారులు వెంటనే స్పందించి, బాధ్యులైన కాంట్రాక్టర్ల పై కఠిన చర్యలు తీసుకోవాలని, భోజన నాణ్యతను పర్యవేక్షంచాలని డిమాండ్ చేస్తున్నారు..

# మితిమీరిన అభిమానం.. బన్నీని భయపెట్టారు!

మేకార్తి దినపత్రిక,



సినీ అభిమానులు మరోసారి మితిమీరి ప్రవర్తించారు. ఇటీవల నిధి అగర్వాల్, సమంత, దళపతి విజయ్ ఎంత ఇబ్బంది పడ్డారో చూశాం. తాజాగా అల్లు అర్జున్, భార్య స్నేహారెడ్డితో కలిసి హైటెక్ సిటీలోని నీలోఫర్ కేఫ్కు వెళ్లారు. అక్కడి నుంచి తిరిగి వెళ్లే సమయంలో సెల్ఫీల కోసం ఫ్యాన్స్ గుమిగూడారు. అతి కష్టం మీద బన్నీ, స్నేహా కేఫ్ నుంచి బయటకు వెళ్లారు. కారు ఎక్కడానికి కూడా వాళ్లు చాలా ఇబ్బంది పడ్డారు

# జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ రాష్ట్ర సారథిగా పర్కాల సమ్మయ్య గౌడ్.

**– ఉప్పల్ విద్యానికేతన్‌లో జరిగిన జర్నలిస్టుల సమావేశంలో ఏకగ్రీవ నియామకం:**

**– జర్నలిస్టుల రక్షణే ధ్యేయంగా పనిచేస్తానని వెల్లడి.**

**– ఘనంగా సత్కరించిన వివిధ జిల్లాల పత్రికా సంపాదకులు మరియు సీనియర్ జర్నలిస్టులు.**

**– హైదరాబాద్ వేదికగా జరిగిన విస్తృత స్థాయి సమావేశంలో కీలక నిర్ణయం.**

మేకార్తి దినపత్రిక జనవరి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.



అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ (ఏఐజేపీఎఫ్) తెలంగాణ రాష్ట్ర నూతన అధ్యక్షుడిగా సీనియర్ పాత్రికేయులు పర్కాల సమ్మయ్య గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం హైదరాబాద్‌లోని ఉప్పల్ విద్యానికేతన్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి జర్నలిస్టుల విస్తృత స్థాయి సమావేశంలో ఈ కీలక నిర్ణయం తీసుకున్నారు.రాష్ట్రవ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి విచ్చేసిన పత్రికా సంపాదకులు, సీనియర్ జర్నలిస్టులు ఈ సమావేశంలో పాల్గొని సమ్మయ్య గౌడ్ అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు ప్రకటించారు. జర్నలిస్టుల సంక్షమం, వృత్తిపరమైన రక్షణ కోసం ఆయన నిరంతరం కృషి చేస్తారనే నమ్మకంతో ఈ బాధ్యతలను అప్పగించినట్లు ప్రతినిధులు తెలిపారు.

ఈ సందర్భంగా ఎన్నికైన రాష్ట్ర అధ్యక్షుడు పర్కాల సమ్మయ్య గౌడ్ మాట్లాడుతూ: cతనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన జర్నలిస్టు మిత్రులందరికీ ధన్యవాదాలు. తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి, వారి హక్కుల రక్షణకు అఖిల భారతీయ జర్నలిస్ట్ ప్రొటెక్షన్ ఫోర్స్ తరపున అంకితభావంతో పనిచేస్తాను. ప్రభుత్వం నుండి జర్నలిస్టులకు అందాల్సిన సంక్షమ పథకాలు, ఇతర సౌకర్యాల సాధనలో ముందుంటాను,c అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణలోని వివిధ జిల్లాలకు చెందిన జర్నలిస్టు సంఘాల నేతలు, సీనియర్ పాత్రికేయులు పాల్గొని సమ్మయ్య గౌడ్‌ను ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రారంభోత్సవ ఆహ్వానం

మేకార్తి దినపత్రిక జనవరి 5 సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

సిద్దిపేట పట్టణ ప్రజలకు అత్యాధునిక మొబైల్ సేవలను అందించాలనే సంకల్పంతో, మేము నూతనంగా ఏర్పాటు చేసిన cమా మొబైల్స్c (హీరూగా మీదీ×రాజుగా) షోరూమ్ ప్రారంభోత్సవానికి ఆహ్వానిస్తున్నాము.

**కార్యక్రమ వివరాలు:**

ప్రారంభోత్సవ తేదీ:6 మంగళవారం సాయంత్రం 5 గంటలకు.

**ముఖ్య అతిథి:**

మాజీ మంత్రి శాసనసభ్యులు సిద్దిపేట తన్నీరు హరీష్ రావు ḍ జనగామ శాసనసభ్యులు డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి

**మా ప్రత్యేకతలు:**

అన్ని రకాల బ్రాండెడ్ మొబైల్స్ లభించును.లేటెస్ట్ మొబైల్ యాక్సెసరీస్ మరియు గ్యాడ్జెట్స్.నమ్మకమైన సర్వీసింగ్ మరియు రిపేర్స్.ప్రారంభోత్సవం సందర్భంగా ప్రత్యేక డిస్కౌంట్లు మరియు ఆఫర్లు! ఈ శుభ సందర్భాన మీరు విచ్చేసి, మమ్మల్ని ఆశీర్వదించి, మా నూతన సంస్థను విజయవంతం చేయవలసిందిగా కోరుచున్నాము.మీ జితేందర్ రెడ్డి (జిత్తు) మా మొబైల్స్ టీమ్ ḍ కుటుంబ సభ్యులు పాత బస్టాండ్ దగ్గర, మెదక్ రోడ్ సిద్దిపేట 9912921721




# జిల్లా కేంద్రం లో ఘోర రోడ్డు ప్రమాదం హెూంగార్డు మృతి



మే కార్తి దినపత్రిక జనవరి 05 సిరిసిల్ల మండల రిపోర్టర్ మహిపాల్

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ఎస్పీ ఆఫీస్ సమీపంలో క్రషర్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ద్విచక్ర వాహనం, కారు ఢీ కొట్టిన సంఘటన లో కారు పల్టీ కొట్టింది. ఈ ప్రమాదంలో ద్విచక్ర వాహనంపై ఉన్న హెూంగార్డు అక్కడికక్కడ మృతి చెందాడు. స్థానికుల సహాయంతో మృతదేహాన్ని ఆసుపత్రికి తరలించారు. ప్రమాదానికి గల పూర్తి వివరాలు ఇంకా తెలియవలసి ఉంది

# జాతీయ కథల పోటీలకు లింగన్నపేట విద్యార్థులు ఎంపిక



మేకార్తి దినపత్రిక జనవరి 5 గంభీరావుపేటమండల రిపోర్టర్

పరిషత్ ఉన్నత పాఠశాల లింగన్నపేట విద్యార్థులు శ్రీ మణికొండ వేదకుమార్ గారు సంపాదకులుగా నిర్వహించె బాలచెలిమి మాసపత్రిక వారు నిర్వహించిన జాతీయ కథలపోటీలకు 714 కథలు రాగ 92 కథలను ఎంపిక చేయగా అందులో లింగన్నపేట 9వ తరగతి విద్యార్థులవి 3 కథలు ఉండడం విశేషం.వారు ముద్రించిన కథల పుస్తకంలో పి.రిషిక, జి.తేజస్విని, ఎన్ జోగేశ్వర్ లు రాసిన కథలకు చోటు దక్కినందుకు గాను ప్రధానోపాధ్యాయుల శ్రీ గంగారాం గారు చక్కని సన్మానం చేయడంతో పాటు బాలచెలిమి వారు పంపిన పుస్తకాలను, ప్రశంసా పత్రాలతో పాటు కథలు పంపిన విద్యార్థులకు కూడా ప్రశంసా పత్రాలను అందించి, అభినందించారు. పిల్లలను సాహిత్యంవైపు నడిపిస్తున్న తెలుగు ఉపాధ్యాయులు ఎం నరేందర్, రాజయ్యలను కూడా అభినందించారు.ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు

# రాజకీయ పార్టీలతోసమావేశం.



మేకార్తి దినపత్రిక జనవరి 5
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.

చేర్యాల మున్సిపాలిటీలో ఎన్నికల సందర్భంగా పట్టణంలోని ఉన్న అన్ని రాజకీయ పార్టీ నాయకుల అధ్యక్షలతో ప్రచురణ చేసిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ పైన అభ్యంతరములు మరియు అవగాహన చేయుట కొరకు అన్ని రాజకీయ పార్టీ అధ్యక్షలతో సమావేశం ఏర్పాటు చేయనైనది. 12 వార్డులలో గల ఓటర్ లిస్టు లను అన్ని పార్టీల రాజకీయ నాయకులు పరిశీలించడం జరిగింది. ఏవైనా ఓట్లు వేరే వార్డులలోకి వచ్చిన లేదా ఏమైనా తప్పులు దొర్లిన అటువంటి వాటిని సరి చేయడానికి మరియు కొత్త ఓటర్లను నమోదు చేసుకొనుటకు మీసేవ కేంద్రాలలో అనుమతి ఉన్నది. కావున అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరడమైనది. ఇట్టి కార్యక్రమంలో అన్ని రాజకీయ పార్టీల వారు, మరియు పౌరులు పాల్గొన్నారు. మున్సిపాలిటీ నుండి కమిషనర్ నాగేందర్, మేనేజర్ ప్రభాకర్, సీనియర్ అసిస్టెంట్ కృష్ణ మరియు మున్సిపాలిటీ సిబ్బంది పాల్గొన్నారు.

# నూతన సర్పంచ్.ఉపసర్పంచ్. వార్డుసభ్యులకు.సన్మానం.



మేకర్తి దినపత్రిక సిద్దిపేట జిల్లా అక్బర్ పేట భూంపల్లి మండల బాస బాలకిషన్ రిపోర్టర్

గౌడ సంఘం సభ్యులు నూతన భూంపల్లి సర్పంచ్ మరియు ఉప సర్పంచ్. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ చైర్మన్ బక్కి వెంకటయ్య వార్డు సభ్యులకు అందరికీ సన్మానించడం జరిగింది . సర్పంచ్ రంగయ్య గారి జన్నారెడ్డి మరియు బాలిశెట్టి అనూష నందన్ శ్రీధర్ శ్రీకాంత్.కొత్తగంల. రాజా . అబ్బులు మాధురి.మిగతా సభ్యులందరికీ గౌడ సంఘం సభ్యులు సన్మానించడం జరిగింది.

# రైతులకు గుడ్‌న్యూస్.. ఎరువుల సబ్సిడీని పెంచిన కేంద్రం

మేకార్తి దినపత్రిక, జనవరి 05 ప్రతినిధి

గ్లోబల్ మార్కెట్‌లో ద్రవ్యోల్బణం, ముడిసరుకు ధరలలో అనిశ్చితి నుండి రైతులను రక్షంచడానికి కేంద్ర ప్రభుత్వం రబీ సీజన్ 2025-26 కోసం ఎరువుల సబ్సిడీని పెంచింది. ఈ సీజన్‌కు ప్రభుత్వం రూ. 37,952 కోట్ల ఎరువుల అవసరాన్ని అంచనా వేసింది. ఇది ఖరీఫ్ 2025 సీజన్ కంటే రూ.736 కోట్లు ఎక్కువ. ప్రభుత్వం విడుదల చేసిన గణాంకాల ప్రకారం.. అంతర్జాతీయ మార్కెట్‌లో ఎరువులు, ముడిసరుకు ధరల అస్థిరత దృష్ట్యా ఈ పెంపుదల జరిగింది. రైతులపై వ్యయ భారాన్ని తగ్గించడానికి, ప్రభుత్వం పోషకాహార



ఆధారిత సబ్సిడీ (ఎన్‌బిఎస్) పథకం కింద సబ్సిడీ రేట్లను గణనీయంగా పెంచింది, ముఖ్యంగా డి-అమోనియం ఫాస్ఫేట్ (డిఎపి).. డీఏపీపై సబ్సిడీ గతేడాది టన్నుకు రూ.21,911 ఉండగా రూ.29,805కి పెంచారు. గోధుమలు, నూనెగింజలు, పప్పుధాన్యాలు పండించే రైతులు ఈ నిర్ణయం నుండి నేరుగా ప్రయోజనం పొందుతారు.. ఎందుకంటే రబీ సీజన్ ఈ పంటలను విత్తడానికి ప్రధాన సమయం. అధిక సీజన్‌లో కూడా రైతులకు సరసమైన ధరలకు ఎరువులు అందజేయడమే ప్రభుత్వ లక్ష్యం.1 ఏప్రిల్ 2010 నుండి భారత ప్రభుత్వం అమలు చేసిన పోషకాహార ఆధారిత సబ్సిడీ (చీదీా) పథకం ఎరువుల రంగంలో ప్రధాన విధాన మార్పుగా పరిగణించబడుతుంది. యూరియా అధిక వినియోగాన్ని ప్రోత్సహించే పాత వ్యవస్థ వలె కాకుండా.. చీదీా ఫ్రేమ్‌వర్క్ నైట్రోజన్ (చీ), భాస్వరం (ూ), పొటాష్ (ఖ) మరియు సల్ఫర్ (ూ) ఎరువులలోని పోషకాల ఆధారంగా సబ్సిడీలను సెట్ చేస్తుంది.ప్రభుత్వ డేటా ప్రకారం.. చీదీా పథకం సానుకూల ఫలితాలను చూపించింది. దేశంలో 2010-11లో హెక్టారుకు 1,930 కిలోలుగా ఉన్న ఆహార ధాన్యాల ఉత్పాదకత 2024-25 నాటికి హెక్టారుకు 2,578 కిలోలకు పెరిగింది. ఈ పెరుగుదల విస్తృతంగా చీదీా పథకం విస్తరణ కాలంతో సమానంగా ఉంటుంది. దేశీయ ఉత్పత్తి రంగంలో కూడా భారత్ గణనీయమైన పురోగతిని సాధించింది. దేశీయ ఫాస్ఫాటిక్, పొటాష్

# ఉప సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడిగా యాస సందీప్

మేకార్తి దినపత్రిక, జనవరి 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండల ఉప సర్పంచ్ల ఫోరం కమిటీని ఎన్నుకోవడం జరిగింది ఇట్టి కమిటీ తంగళ్ళపల్లి సర్పంచ్ మోర లక్ష్మరాజం, మండపల్లి సర్పంచ్ గాధగోని సాగర్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నిర్వహించగా తంగళ్ళపల్లి మండలానికి సంబంధించిన ఉపసర్పంచ్లు 14 మంది కాంగ్రెస్ పార్టీ సభ్యులుగా ఉంటూ, నలుగురు బిజెపి ఉపసర్పంచ్లు తటస్థంగా ఉండడం వల్ల ఎవరికి పూర్తిస్థాయిలో కోరం లేనందున.... కొంతమంది టిఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచులు పేరు ప్రతిష్టల కోసం ప్రాకులాడుతూ భయ బ్రాంతుల గురిచేస్తూ ప్రస్తుత ఉపసర్పంచ్ ఫోన్లు గుంజుకుని బెదిరిస్తున్న క్రమంలో తర్జనభజనను అనంతరం అధికారికంగా ఈరోజు యాస సందీప్ కుమార్ గారిని అధ్యక్షులుగా, ఉపాధ్యక్షులుగా గుడిసెల అనిల్ లింగంపల్లి, ప్రదీప్, ప్రధాన కార్యదర్శిగా పుట్ట భాను, కార్యదర్శిగా బుర్రక రాజేశం, కోశాధికారిగా సిరిసిల్ల, సురేష్ సాంస్కృతిక కార్యదర్శిగా, కొండ శ్రీకాంత్, కార్యవర్గ సభ్యులుగా కంకణాల నాగరాజు వేల్పుల సిరిసిల్ల



వంశీ భయం తిరుపతి పరిశ్రమ చీమల గారిని నిర్ణయించడం జరిగింది. అనంతరం ఉపసర్పంచ్ పురం అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ గ్రామాల్లో గల ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ సర్పంచుల హక్కులను కాపాడే విధంగా గ్రామాల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తామని చెప్పి తెలియజేయడం జరిగింది ఇట కార్యక్రమంలో మండలంలోని సర్పంచ్లు నాయకులు పాల్గొన్నారు.అనంతరం తంగళ్ళపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ప్రవీణ్ ఉప సర్పంచ్ కమిటీకి సన్మానం చేయడం జరిగింది టోనీ మాట్లాడుతూ ప్రజా పాలనలో పార్టీలకతీతంగా గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా సమస్యలపై పోరాటం చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉండాలని పిలుపునివ్వడం జరిగింది

# రోడ్డు భద్రతా మాసోత్సవం

మేకార్తి దినపత్రిక, జనవరి 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

మైనర్ల డ్రైవింగ్ చట్టవిరుద్ధం.. విద్యార్థులకు మోటార్ వాహన చట్టాలపై అవగాహన. జిల్లాలోని పలు స్కూల్ బస్సుల తనిఖీ నిర్వహించారు.వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ (నంది కామన్ స్కూల్)లో విద్యార్థులకు మోటార్ వాహన నిబంధనలు మరియు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కార్యక్రమాన్ని జిల్లా రవాణా శాఖ అధికారి లక్ష్మణ్ అదానుసారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ రజనీ దేవి విద్యార్థులకు ట్రాఫిక్ నియమాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది



కేవలం వాహనదారులకే కాకుండా, రోడ్డును ఉపయోగించే ప్రతి పౌరుడికి సంబంధించిన అంశమని స్పష్టం చేశారు. నిత్యం జరుగుతున్న రోడ్డు ప్రమాదాలకు ప్రధాన కారణం ట్రాఫిక్ నిబంధనలను అతిక్రమించడమేనని ఆందోళన వ్యక్తం చేశారు.?ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ పెట్టుకోవడం ద్వారా ప్రాణనష్టాన్ని నివారించవచ్చని ఆమె వివరించారు. ట్రాఫిక్ సిగ్నల్స్‌ను గౌరవించడం, జీబ్రా క్రాసింగ్ వద్ద పాదచారులకు ప్రాధాన్యత ఇవ్వడం వంటి అంశాలను విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా వివరించారు. ముఖ్యంగా అప్రాప్త వయస్సులో (మైనర్లు) వాహనాలు నడపడం చట్టరీత్యా నేరమని, ఇది ప్రాణాంతకం కావడమే కాకుండా తల్లిదండ్రులను కూడా ఇబ్బందులకు గురిచేస్తుందని హెచ్చరించారు. సెల్‌ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం, అతివేగం వంటి అలవాట్లకు దూరంగా ఉండాలని కోరారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులు కూడా నిబంధనలు పాటించేలా ప్రోత్సహించాలని సూచించారు. ?పాఠశాల కరస్పాండెంట్ శ్రీ సన్నిధి వెంకటకృష్ణ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో కూడిన ప్రయాణాన్ని అలవరుచుకోవాలని కోరారు. అనంతరం విద్యార్థులు అడిగిన పలు సందేహాలకు రజనీ దేవి సమాధానాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ‹మీ భద్రతే మీ భవిష్యత్తు› అనే సందేశంతో ముగిసిన ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం మరియు రవాణా శాఖ సిబ్బంది విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.అనంతరం జిల్లాలో స్కూల్ పిల్లలతో వెళ్తున్న స్కూల్ బస్సులను తనిఖీ చేసి స్కూల్ బస్సులో ఉండాల్సిన ఫైర్ సేఫ్టీ,మంచినీటీ సదుపాయం, మెడికల్ కిట్ ఫస్ట్ ఎయిడ్ బాక్స్, మరియు అటెండర్ గురించి తనిఖీలు నిర్వహించి పిల్లలకు స్కూల్ బస్ డ్రైవరకు నియమ నిబంధనల గురించి తెలియ బరిచారు ఇందులో సహాయక మోటారు వాహనాల తనిఖీ అధికారి పృధ్వి రాజ్ వర్మ పాలుగోన్నారు.

## ప్రణాళిక ప్రకారం సాగునీటిని విడుదల చేయాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- నీటి పారుదల, రెవెన్యూ శాఖ అధికారులతో సమీక్ష**



మేకార్తి దినపత్రిక, జనవరి - 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

జిల్లాలోని ఆయా సాగు నీటి ప్రాజెక్టుల నుంచి రబీ సీజన్లో పంటల సాగు కోసం ప్రణాళిక ప్రకారం నీటిని విడుదల చేయాలని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. సాగు నీటి ప్రాజెక్టుల, నీటి మట్టాలు తదితర అంశాలపై నీటి పారుదల శాఖ అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ముందుగా ఎగువ మానేరు, మిడ్ మానేరు ప్రాజెక్టులు, మల్కపేట, అన్నపూర్ణ రిజర్వాయర్ లలో ప్రస్తుత నీటి మట్టం వివరాలపై ఆరా తీశారు. మల్కపేట రిజర్వాయర్, ఎగువ మానేరులో 1.8 టీ ఎంసీలు, అన్నపూర్ణ రిజర్వాయర్ లో 3.30 టీఎం సీలు, మిడ్ మానేరు ప్రాజెక్ట్ లో 26.65 టీఎంసీల నీరు నిలువ ఉందని ఇంచార్జి కలెక్టర్ దృష్టికి నీటి పారుదల శాఖ అధికారులు తీసుకువెళ్ళారు.ఈ సందర్భంగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. జిల్లాలో రబీలో పంటల సాగుకు అనుగుణంగా ప్రాజెక్టులు, రిజర్వాయర్ల నుంచి నీటిని పక్కా ప్రణాళిక ప్రకారం విడుదల చేయాలని సూచించారు.సమావేశంలో సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, నీటి పారుదల శాఖ అధికారులు కిశోర్ కుమార్, జగన్, సంత్ ప్రకాశ్, కలెక్టరేట్ పర్యవేక్షకులు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


## స్వంత ఖర్చులతో వృద్ధులకు దేవదర్శనం కల్పించిన గూడ అంజిరెడ్డి



మేకార్తి దినపత్రిక, జనవరి 05, సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

బోయినపల్లి మండలం నీలోజిపల్లి గ్రామానికి చెందిన గూడ అంజిరెడ్డి మానవత్వానికి మరోసారి అద్దం పట్టారు. గ్రామంలోని పేద మరియు వృద్ధులను తన స్వంత ఖర్చులతో మానసదేవి ఆలయానికి తీసుకువెళ్లి దర్శనం చేయించి తిరిగి గ్రామానికి సురక్షతంగా చేర్చారు. ఎంతోకాలంగా ఆలయ దర్శనం చేసుకోవాలన్న వృద్ధుల కోరికను అంజిరెడ్డి తెలుసుకొని, ఎటువంటి ప్రచారం ఆశించకుండా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టడం ప్రశంసనీయమని గ్రామస్థులు అంటున్నారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న వృద్ధులు భావోద్వేగానికి గురయ్యారు. "వయస్సు పెరిగిన తర్వాత దేవుడిని చూడటం కూడా కష్టమయ్యింది. అంజిరెడ్డి కుమారుడిలా మమ్మల్ని తీస్కుళ్లాడు" అని తెలిపారు. మరో వృద్ధురాలు మాట్లాడుతూ, "మా జీవితంలో మర్చిపోలేని రోజు ఇది అని దేవుడిని దర్శించుకున్న ఆనందం మాటల్లో చెప్పలేం" అని అన్నారు. అనంతరం అంజిరెడ్డి మాట్లాడుతూ, "గ్రామంలో పుట్టి పెరిగిన నేను, వృద్ధుల పెద్ద వారి మధ్య పెరిగి ఇంతటి వాని అయ్యానని వారి కోరిక తీర్చుకోవడం నిజంగా నా అదృష్టం గా భావిస్తున్నానని తెలిపారు. వారి కోరిక నెరవేర్చడం నా బాధ్యత" అని వినమ్రంగా చెప్పారు. ఈ సేవా కార్యక్రమానికి గ్రామ పెద్దలు, యువత హర్షం వ్యక్తం చేస్తూ అంజిరెడ్డిని అభినందించారు. ఇలాంటి సేవా భావన యువతకు ఆదర్శమని పలువురు పేర్కొన్నారు.

## తొమ్మిదవ వార్డు ధర్మాజీపేట రోడ్డు గుంతలు పూడ్చాలని. కలెక్టర్ గారికి.వినతి.




మేకర్తి దినపత్రిక జనవరి 05 సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ పాపని స్వామి.

శ్రీయుత గౌరవ నియులైన కలెక్టర్ గారి కి.సిద్దిపేట ఉదయం రూరల్ డెవలప్ మెంట్ సొసైటీ ద్వారా. దుబ్బాక మున్సిపాలిటీ. ధర్మాజీపేట గ్రామం తొమ్మిదో వార్డు.పెద్ద రోడ్డు పెద్ద .గుంతలమయంగా మారిన రోడ్డు వాహనదారుల అవస్తలు .పడి ఎంతొ మంది గాయాలపై అయ్యారు ఎన్నో సార్లు అధికారులకు విన్నవించుకున్న గ్రామ ప్రజలు .పలితం లేదు ఆటోలు .ఆర్ టి సి బస్సు. నడవడం లేదు . వేరే గ్రామాల ప్రజలు. విద్యార్థులు వెళ్ళాలన్న.రావాలన్న ఇబ్బంది పడుతున్నారు. కావున పై సమస్యలు పరిష్కరించాలని తమరిని కోరుచున్నాము.

## కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ బాండ్ అందజేత

**- రూ.2,50,000 విలువైనది అందించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

మేకార్తి దినపత్రిక, జనవరి - 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రభుత్వం ద్వారా మంజూరైన కులాంతర వివాహ ప్రోత్సాహక ఫిక్స్ బాండ్ ను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. ముస్తాబాద్ మండలం గూడెం గ్రామానికి చెందిన జక్కుల ప్రియాంక కులాంతర వివాహం చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహక కోసం ఎస్సీ సంక్షమ శాఖకు దరఖాస్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్సీ సంక్షమ శాఖ



నుంచి మంజూరు అయిన రూ. 2,50,000 విలువైన ఫిక్స్ బాండ్ ను జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం జక్కుల ప్రియాంకకు ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ అందజేశారు. జిల్లాలో ఇప్పటిదాకా 180 దరఖాస్తులు రాగా, 57 మందికి రూ.1 కోటి 42 లక్షల 60 వేలు పంపిణీ చేశామని, మరో 11 మందికి త్వరలోనే ప్రోత్సాహక ఫిక్స్ బాండ్లను పంపిణీ చేస్తామని, మిగతా వారికి ఎస్సీ కమిషనర్ నుంచి మంజూరు అయిన తర్వాత ఇస్తామని జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా ఎస్సీ సంక్షమ శాఖ అధికారి రవీందర్ రెడ్డి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణితో సమస్యల పరిష్కారం

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**- మొత్తం 129 దరఖాస్తుల రాక**



మేకార్తి దినపత్రిక, జనవరి - 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి

ప్రజావాణితో సమస్యల పరిష్కారం లభిస్తుందని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సోమవారం ప్రజావాణి నిర్వహించగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించి, వాటిని పరిశీలించి నిర్ణీత గడువులోగా పరిష్కరించాలని ఆదేశించారు. మొత్తం 129 దరఖాస్తులు రాగా, ఆయా శాఖల అధికారులకు పంపారు.

రెవెన్యూ శాఖకు 54, జిల్లా పంచాయతీ అధికారి 18, గృహ నిర్మాణ శాఖకు 11, జిల్లా విద్యాధికారికి 9, ఉపాధి కల్పన అధికారికి 6, డీఆర్డీఓ 5, జిల్లా సంక్షమ శాఖ 4, ఎండీ సెస్, మున్సిపల్ కమిషనర్ సిరిసిల్ల, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ కు మూడు చొప్పున, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి, నీటి పారుదల శాఖ 2, మత్స్య శాఖ, భూగర్భ జలాల శాఖ, పరిశ్రమల శాఖ, ఎస్పీ ఆఫీసు, జిల్లా వైద్యాధికారి, మైనార్టీ సంక్షమ శాఖ, ఎక్సైజ్ శాఖ, జిల్లా రిజిస్ట్రార్, శ్రీ రాజరాజేశ్వరస్వామి ఆలయ ఈఓ వేములవాడకు ఒకటి చొప్పున వచ్చాయి.

### వైద్య భవనాలకు స్థలాలు గుర్తించాలి

జిల్లాలోని ఆయా మండలాల్లో నూతన వైద్య భవనాల నిర్మాణాలకు స్థలాలు గుర్తించాలని రెవెన్యూ శాఖ అధికారులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. పశు వైద్యశాలల్లో అవసరమైన మరుగుదొడ్ల నిర్మాణాలు మొదలు పెట్టి నెల రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. అన్ని రెసిడెన్షియల్ విద్యాలయాల్లో గీజర్స్, ఇతర పరికరాలపై ఆరా తీశారు.

### ఇంచార్జి కలెక్టర్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు

జిల్లాలోని ఎస్సీ వెల్ఫేర్ విద్యా సంస్థల విద్యార్థులు చేతి రాతతో తీర్చిదిద్దిన నూతన సంవత్సర గ్రీటింగ్ కార్డులను ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ కు అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అలాగే ఆయా శాఖల జిల్లా అధికారులకు అందజేశారు.ప్రజావాణిలో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్, సిరిసిల్ల, వేములవాడ ఆర్డీఓలు వెంకటేశ్వర్లు, రాధాభాయ్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ నిఖిత తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అసెంబ్లీలో మాట్లాడిన అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / అశ్వారావుపేట:రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై అశ్వారావుపేట నియోజకవర్గ, శాసనసభ్యులు జారె ఆదినారాయణ శాసనసభలో సమగ్రంగా, స్పష్టంగా, ప్రజల పక్షన గళమెత్తారు. గ్రామ స్వరాజ్యం లక్ష్యంగా రూపొందించిన ఈ బిల్లు ద్వారా పంచాయతీరాజ్ వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ మాట్లాడుతూ, భారత ప్రజాస్వామ్యంలో గ్రామ పంచాయతీలే ప్రాథమిక శక్తికేంద్రాలు అని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి వేగవంతం కావాలంటే పంచాయతీలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి, పరిపాలనా అధికారాలు, నిర్ణయ స్వేచ్ఛ తప్పనిసరిగా కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లులోని ముఖ్య అంశాలను వివరించిన ఎమ్మెల్యే, ఈ బిల్లు ద్వారాగ్రామ పంచాయతీలకు నేరుగా నిధులు చేరే విధానం బలోపేతం అవుతుందని,సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యుల పాత్ర మరింత విస్తరిస్తుందని,గ్రామాభివృద్ధి పనుల్లో ప్రజల పాల్గొనడం పెరుగుతుందని,నిర్ణయాలలో వేగం పెరిగి పనులు ఆలస్యం కాకుండా పూర్తయ్యే అవకాశాలు ఉంటాయని వివరించారు.ప్రత్యేకంగా అశ్వారావుపేట నియోజకవర్గంలో ఉన్న గిరిజన గ్రామాలు, అటవీ ప్రాంతాలు, దూర గ్రామాల పరిస్థితులను అసెంబ్లీ దృష్టికి తీసుకువచ్చారు. ఈ ప్రాంతాల్లో తాగునీరు, రహదారులు, విద్యుత్, పారిశుద్ధ్యం, పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు వంటి మౌలిక వసతులు ఇంకా మెరుగుపడాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ అవసరాలను తీర్చడంలో పంచాయతీరాజ్ వ్యవస్థ కీలక పాత్ర పోషిస్తుందని తెలిపారు.అలాగే, పంచాయతీల ద్వారా అమలు చేసే ప్రభుత్వ పథకాలు



నిజమైన లబ్ధిదారులకు చేరేలా పర్యవేక్షణ వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన సూచించారు. అవినీతి రహిత పాలన, పారదర్శకత, ప్రజలకు జవాబుదారీతనం ఈ సవరణ బిల్లుతో మరింత బలపడతాయని ఆశాభావం వ్యక్తం చేశారు.గ్రామీణ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో కూడా పంచాయతీల పాత్ర పెరగాల్సిన అవసరం ఉందని జారె ఆదినారాయణ అన్నారు. ఉపాధి హామీ పథకం, స్వయం సహాయక సంఘాలు, రైతు సంక్షమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలంటే స్థానిక సంస్థలకు అధికారం ఇవ్వాలని సూచించారు.పంచాయతీరాజ్ వ్యవస్థ బలోపేతమైతేనే గ్రామాల్లో నిజమైన అభివృద్ధి కనిపిస్తుందని, పట్టణాలకు వలసలు తగ్గుతాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ చట్ట సవరణ బిల్లు గ్రామ పాలనలో ఒక చారిత్రాత్మక అడుగుగా నిలుస్తుందని
పేర్కొన్నారు.అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ చేసిన ఈ ప్రసంగానికి అసెంబ్లీలోని పలువురు సభ్యులు మద్దతు తెలిపారు. గ్రామీణాభివృద్ధిపై ఆయన చూపిన అవగాహన, అనుభవం, ప్రజల పట్ల ఉన్న నిబద్ధతను సభ ప్రశంసించింది.ఈ సందర్భంగా అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు కూడా తమ ఎమ్మెల్యేకు అభినందనలు తెలుపుతూ, గ్రామాల అభివృద్ధి కోసం ఆయన చేస్తున్న నిరంతర కృషి కొనసాగాలని ఆకాంక్షస్తున్నారు. పంచాయతీరాజ్ చట్ట సవరణ బిల్లుపై ఆయన చేసిన ప్రసంగం గ్రామీణ ప్రజల్లో విశ్వాసాన్ని పెంచే విధంగా ఉందని స్థానిక నాయకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# దమ్మపేట గౌడయూత్ కమిటీ ఎన్నిక అధ్యక్షుడిగా యార్లగడ్డ మణికంఠ

మేకార్తి దినపత్రిక
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట గౌడయూత్ కమిటి ఎన్నిక దమ్మపేట గౌడ సంఘం కార్యాలయం లో నిర్వహించడం జరిగింది.గౌరవ అధ్యక్షుడుగా పానుగంటి సందీప్, గౌరవ సలహాదారుడిగా పానుగంటి మణికంఠ, అధ్యక్షుడిగా యార్లగడ్డ మణికంఠ, కోశాధికారిగా మట్టా మధు, సింహాద్రి సాయి, యార్లగడ్డ రాజా, మిగిలిన సభ్యులనీ ఏకగ్రీవంగా ఎన్నుకోవటం జరిగింది. ఎన్నిక అనంతరం అధ్యక్షుడు మణికంఠ మాట్లాడుతూ యూత్ కి భవిష్యత్తు కార్యాచరణ గురించి దిశ నిర్దేశం చేశారు.యూత్ కమిటి సభ్యత్వ రుసుము 100 రూపాయలు గా నిర్ణయించడం జరిగింది. ఈ సంక్రాంతిని పురస్కరించుకోని దమ్మపేట గౌడ బజారు నందు ది:11.01.2026 ఉదయం ముగ్గుల పోటీలు నిర్వహించాలి నిర్ణయం తీసుకున్నారు మొదట బహుమతిగా 5000 రూపాయలు రెండవ బహుమతిగా 3000 రూపాయలు మూడవ బహుమతిగా 2000 రూపాయలు నీ నిర్ణయం తీసుకున్నారు. భవిష్యత్తు లో మరిన్ని కార్యక్రమాలు ద్వారా ముందుకు సాగాలి అని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పానుగంటి సందీప్, యార్లగడ్డ మణికంఠ, పానుగంటి మణికంఠ,గొల్లపల్లి వెంకటేష్, వీరంకి చరణ్, పానుగంటి గణేష్, పానుగంటి లోకేష్,మయూరి శ్రీకాంత్, మయూరి హర్ష, పానుగంటి శ్రీరామ్, యార్లగడ్డ హరిబాబు, చిలుకుబత్తుల విజయ్, వీరంకి బాబీ, పానుగంటి భార్గవ్, సిరిబత్తుల భూషణం, మిడత వేణు,జి ప్రసన్నకుమార్, వీరంకి చెన్నరావు, పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు

మేకార్తి దినపత్రిక
సంగారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో భారతీయ మహిళా విద్యకు ఆద్యురాలు, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 195వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె చిత్రపటానికి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ గారు పూలమాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతూ, మహిళల విద్య, సమానత్వం కోసం సావిత్రిబాయి పూలే చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె ఆశయాలను నేటి తరం కొనసాగించాలని, ముఖ్యంగా బాలికల విద్యకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ సీడీసీ చైర్మన్ లు కాసాల బుచ్చిరెడ్డి, విజేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు హక్కీమ్, డా. శ్రీహరి, మందుల వరలక్ష్మ, పట్టణ అధ్యక్షులు ఆర్ వెంకటేశ్వర్లు, కార్యదర్శి నర్సింలు, వేణుగోపాల్, పార్టీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# బీసీ అట్రాసిటీ చట్టం త్వరలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బిల్లుగా ఆమోదం పొందబోతోందన్న సమాచారం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోంది:మద్ది శెట్టి



మేకార్తి దినపత్రిక
. ఇదే విధంగా భారతదేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలకు, అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు బీసీ అట్రాసిటీ చట్టం వర్తింపజేసేలా కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవాలని గత రెండు సంవత్సరాలుగా నేను నరేంద్ర మోడీ కి, రాష్ట్రపతి కి, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులకు లేఖల ద్వారా విజ్ఞప్తి చేస్తూ వస్తున్నాను.దేశ జనాభాలో సుమారు 56% ఉన్న బీసీలకు బీసీ అట్రాసిటీ చట్టం తీసుకురావాలన్న నరేంద్ర మోడీ ఆలోచనను, కేంద్ర ప్రభుత్వ సంకల్పాన్ని హృదయపూర్వకంగా అభినందిస్తున్నాను. రానున్న కాలంలో బీసీలకు భూమి హక్కులు, ఉద్యోగ అవకాశాలు, రిజర్వేషన్ల పరంగా పూర్తి న్యాయం జరిగే విధంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సకాలంలో సరైన నిర్ణయాలు తీసుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను మద్దిసెట్టి సామేలు తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇన్‌చార్జి ఎన్వైసీ- ఎన్సిపిపార్టీ ఉ ఎన్ డి ఏ మహాకూటమి

# చిన్నారి నే హశ్రీ, దుర్గా భవాని లను ఆశీర్వదించిన : అశ్వరావుపేట నియోజకవర్గం బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం

మేకార్తి దినపత్రిక
పులమాద్రి వారి ఓణీల వేడుక కార్యక్రమంకి హాజరు అయి చిన్నారిని ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ నాయకులు సోయం వీరభద్రం అశ్వరావుపేట నియోజకవర్గం దమ్మపేట మండలం కోడిసేలగూడెం గ్రామం లో పులమాద్రి వెంకటేశ్వరావు-నీలవేణి దంపతులు కుమార్తేలు దుర్గాభవాని,నేహశ్రీ ల ఓణీల వేడుక కార్యక్రమంకి కొమ్ముగూడెం సర్పంచ్ సోయం సత్యవతి తో హాజరు అయి ఆశీర్వదించిన అశ్వరావుపేట నియోజకవర్గ భారత రాష్ట్ర సమితి నియోజిక వర్గం నాయకులు సోయం వీరభద్రం .వారి వెంటా సోయం వెంకన్నబాబు,సోయం సత్యనారాయణ, కీసరి మల్లికార్జునరావు



# సొంత నిధులతో బోర్లు వేయిస్తున్న పుల్కల్.సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి.

మేకార్తి దినపత్రిక
ఆదివారం మండల కేంద్రం పుల్కల్ సంగమేశ్వరుని ఆలయం వద్ద గుడి పనులు చేయాలి అంటే అక్కడ ముందుగా నిల్ల కొరత ఉంది అని గుర్తించిన గ్రామ సర్పంచ్ లావణ్య కృష్ణారెడ్డి అక్కడ బోర్ వేయడం జరుగుతుంది.,, అని అన్నారు.గ్రామం లో నీళ్ళ కొరత అనేది లేకుండా చేస్తా గ్రామం లో సొంత నిధులతో ఇది 3 బోర్లు వేశము 6 వార్డు 7వార్డు లలో మరియు బిరప్పల గుడి దగ్గర ఇప్పుడు సంగామేశుని గుడి దగ్గర గ్రామ ప్రజలు నన్ను నమ్మి గెలిపించారు.మి నమ్మకాన్ని వమ్ము చేయకుండా పరిపాలన కొనసాగిస్తానని అమి ఇస్తున్న నా గ్రామ ప్రజల ఆశీస్సులతో నేను ముందుకు సాగుతున్న నా ప్రజలు నాకు ఇచ్చిన గొప్ప అవకాశం ఇది హ దేవుడు చల్లగా చూస్తున్నాడు అందుకే నీళ్ళ కొరత లేకుండా పతలం లో నుండి నీళ్ళు తన్నుకుంటూ వస్తున్నాయి అని అన్నారు. ఈ కార్య క్రమం లో ఉపసర్పంచ్ ప్రవీణ్.మాజీ సర్పంచ్ శ్రవణ్ కుమార్. కోపిల కిష్టయ్య. కృష్ణమయ్య. కోపిల లక్ష్మయ్య. బెస్త శ్రీనివాస్. మల్లారెడ్డి.వెంకట్ రెడ్డి.గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



# తాళం వేసిన ఇంట్లో చోరీ.

మేకార్తి దినపత్రిక
ఆదివారం నాడు 04/01/2026 నాడు వచ్చిన ఫిర్యాదు ప్రకారం... పట్టణంలోని నారాయణ స్కూల్ వద్ద నివాసం ఉన్నటువంటి ఇంటి యజమాని అయిన రవి తన కుటుంబంతో కలిసి తేదీ 02/01/2026 నాడు సాయంత్రం 4 గ్రావీ సమయంలో ఇంటికి తాళం వేసి, స్టేషన్ గొల్లగూడ లోని తన బంధువులు ఇంటికీ వెళ్లారు. మరల ఈరోజు 04/01/2026 నాడు మధ్యాహ్నం అందాజ 2 గ్రావీ సమయంలో ఇంటికి వచ్చి చూడగా.. ఇంట్లోని బీరువాలో ఉన్న 1/2 బశ్రీం స్త్రశీశ్రీస తీఊఅస్త్ర, 5 బశ్రీఖం ంఊశ్రీజవతీ పట్టీలు, 20,000/- రూపాయలు గుర్తు తెలియని వ్యక్తులు దొంగిలించారు పూర్తి సమాచారం తెలియాల్సి ఉంది



# పంచాయతీ పాలక వర్గానికి సన్మానం...

మేకార్తి దినపత్రిక
దోమకొండ
గ్రామపంచాయతీ సర్పంచ్ ఐరేని నరసయ్య, ఉప సర్పంచ్ బొమ్మెర శ్రీనివాస్, వార్డు సభ్యులు పాలకుర్తి, బీసు సతీష్ శేఖర్, ఐరేని లత రాజేందర్, బత్తిని సునీత సిద్ధ రాములు, తదితరులను ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం జిల్లా మీడియా కోఆర్డినేటర్ అందె గణేష్, దోమకొండ పద్మశాలి సంఘం అధ్యక్షుడు మేక నాగరాజు, దోమకొండ గౌడ సంఘం అధ్యక్షుడు రాజనర్స గౌడ్, పద్మశాలి సంఘం ప్రధాన కార్యదర్శి బొమ్మెర గంగాధర్, సీనియర్ పాత్రికేయులు బండారు శంకర్, బీసు సంతోష్ కుమార్, నాయకులు కూర చంద్రం, దుర్గారెడ్డి, అశోక్, తదితరులు పాల్గొన్నారు.



# మల్లన్న స్వామి జాతరలో పాల్గొన్న మాద్రి పృథ్వీరాజ్

మేకార్తి దినపత్రిక



పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలో ఘనంగా నిర్వహించిన మల్లన్న స్వామి జాతర కార్యక్రమంలో వీణ= ఫౌండేషన్ కోఉఫౌండర్, దీ=హా పార్టీ నాయకులు మాద్రి పృథ్వీరాజ్ గారు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి, ప్రాంత ప్రజలందరికీ ఆరోగ్యం, శాంతి, సుఖసంతోషాలు కలగాలని ప్రార్థించారు. భక్తులతో ఆత్మీయంగా మమేకమై జాతర వైభవాన్ని మరింత పెంచారు.

# గీసుగొండలో సువర్ణ ప్రాశన కార్యక్రమం 100 మంది పిల్లలకే అవకాశం

- తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలి

మేకార్తి దినపత్రిక
గీసుగొండ మండల కేంద్రంలో తేదీ 05-01-2026 సోమవారం రోజున ఉదయం 11.00 గంటల నుండి 12.00 గంటల వరకు వేణుగోపాలస్వామి దేవాలయం వద్ద నేతాజీ సర్వీస్ టీమ్ ఆధ్వర్యంలో, శ్రీ కృష్ణ క్రీడా సంస్థ వారు 'సువర్ణ ప్రాశన' కార్యక్రమాన్ని నిర్వహించనున్నారు. ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం 6 నెలల నుండి 16 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు సువర్ణ ప్రాశన ఇవ్వడం ద్వారా రోగనిరోధక శక్తిని పెంపొందించడం, అనారోగ్యాల నుంచి రక్షణ కల్పించడం అని నిర్వాహకులు తెలిపారు. సువర్ణ ప్రాశన ద్వారా పిల్లల ఆరోగ్యం మెరుగుపడి, శారీరక-మానసిక వికాసానికి తోడ్పడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మొత్తం 100 మంది పిల్లలకు మాత్రమే అవకాశం ఉండటంతో, ఆసక్తి గల తల్లిదండ్రులు ముందస్తుగా సంప్రదించి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని నిర్వాహకులు కోరారు. తల్లిదండ్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.




# కేటీఆర్ సభ ఏర్పాట్లను పరిశీలించిన జనగామఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి

మేకార్తి దినపత్రిక జనవరి 5
సిద్దిపేట జిల్లా బ్యూరో కర్రోల్ల అన్నమ్మ.
జనగామ జిల్లా కేంద్రంలోని భ్రమరాంబ కన్వెన్షన్ హాల్ నందు జనగామ జిల్లా పరిధిలోని 3 నియోజకవర్గ లు (జనగామ, పాలకుర్తి, స్టేషన్ ఘణపూర్) నూతనంగా ఎన్నికైన సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు, వార్డ్ సభ్యుల సన్మాన కార్యక్రమంకి బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్_టిఆర్ ముఖ్య అతిథిగా విచ్చేస్తున్న సంధర్భంగా సభ ఏర్పాట్లను బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి పరిశీలించిన పలు సూచనలు సలహాలు చెప్పి జరగబోయే సన్మాన సభను విజయవంతం చేయాలని కోరిన జనగామ ఎమ్మెల్యే డాక్టర్. పల్లా రాజేశ్వర్ రెడ్డి .



# బాధితుల సమస్యల పరిష్కారమే లక్ష్యంగా గ్రీవెన్స్ డే కార్యక్రమం

**– గ్రీవెన్స్ డే కార్యక్రమంలో 26 ఫిర్యాదులు స్వీకరణ:జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.**

మేకార్తి దినపత్రిక, జనవరి 05 సిరిసిల్ల జిల్లా ప్రతినిధి
ప్రజల వద్ద నుండి ఫిర్యాదులు స్వీకరించి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఎస్పీ తెలిపారు. ఈరోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 26 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ల అధికారులకు ఫోన్ చేసి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.

ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ.....

ప్రజలకు పోలీస్ సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా, ప్రజా సమస్యలు పరిష్కరించే విధంగా కృషి చేయడం జరుగుతుందని, పోలీస్ అధికారులు,



సిబ్బంది పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వినతులు, ఫిర్యాదులు స్వీకరించి, అవసరమైతే క్షేత్ర స్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. తద్వారా ఫిర్యాదుదారునికి పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం కలుగుతుందన్నారు. గ్రీవెన్స్ డే లో వచ్చిన ఫిర్యాదులు ఆన్ లైన్ లో పొందుపరుస్తూ ఏ మేరకు పరిష్కారం అయ్యాయో ఎప్పటికప్పుడు సమీక్షించుకుంటూ ప్రజలకు మరింత సమర్ధవంతంగా సేవలందించడం జరుగుతుందని అన్నారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం ద్వారా సాధ్యమైనంత త్వరగా వాటిని పరిష్కరించేలా చూస్తామని ఎస్పీ తెలిపారు.

# దామెరలో అంబేద్కర్ విగ్రహానికి ఘన నివాళులు

**- గెలుపొందిన వార్డు సభ్యులకు శాలువాలతో సన్మానం**



మేకార్తి దినపత్రిక
దామెర మండల కేంద్రంలో ప్రతి నెల మొదటి ఆదివారం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా ఆదివారం భారతరత్న డాక్టర్ భీమ్‌రావు అంబేద్కర్ విగ్రహానికి పువ్వుల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేల్పుల రాజ్‌కుమార్, పోతుల కొమ్మాలు, గరిగె కృష్ణమూర్తి, మొద్దు ప్రవీణ్, దామెర కట్టయ్య, దామెర రమేష్, వేల్పుల ప్రసాద్, దామెర రతన్, సదిరం వంశీ, వేల్పుల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఇటీవల ఎన్నికల్లో గెలుపొందిన వార్డు సభ్యులకు బీజేపీ దామెర మండల అధ్యక్షులు వేల్పుల రాజ్‌కుమార్ శాలువాలు కప్పి సన్మానం చేశారు. ప్రజాసేవలో అంబేద్కర్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.

# పులిచేరుకుంటా మైసమ్మ గుడి కమిటీ నూతన కార్యవర్గం ఎన్నిక



మేకార్తి దినపత్రిక, జనవరి 05 ముస్తాబాద్
ముస్తాబాద్ మండల పులిచేరుకుంటా మైసమ్మ గుడి కమిటీ అధ్యక్షులు గా తాళ్ల మల్లారెడ్డి వైస్ చైర్మన్ గా శీల మల్లేశం రైటర్స్ గా బద్ధిపడిగా నందు, క్యాషియర్ గా వేముల ఆంజనేయులు, కార్యవర్గసభ్యులు గా శీల ప్రశాంత్, మల్లారపు ప్రశాంత్ ఎన్నుకోవడం జరిగింది మా గెలుపుకు సహకరించిన కమిటీ సభ్యులకు, గుడి అభివృద్ధి కి సహకరిస్తానని కోరుకుంటు ధన్యవాదములు తెలియజేస్తున్నాం

# ఆరోగ్యమే మహా భాగ్యం అంటున్న.. సర్పంచ్ దిడ్డి మోహన్ రావు

**ఈరోజు ఉదయం కాటాపూర్... గ్రామంలో క్విట్ ఇండియా సైక్లింగ్.. కార్యక్రమంలో సర్పంచ్.. దిడ్డి మోహన్ రావు.. యువకుల తో కలిసి సైక్లింగ్ చేశారు .**



మేకార్తి దినపత్రిక
అనంతరం యువకుల తో మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికీ ఆరోగ్యం ముఖ్యమని అందుకే ప్రతి ఒక్కరూ ప్రతి ఉదయం వాకింగ్ రన్నింగ్ సైక్లింగ్ చేసి ఆరోగ్యాన్నీ కాపాడుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజి ఎంపీటీసీ రాజమౌలీ దానూక నర్సింగరావు ఉప సర్పంచ్ పాలకుర్తి బాబు యువకులు సయ్యద్ వహీద్, రాజకు,పల్నాటి రాంబాబు,తడక హరీష్ ,దిడ్డి సూర్య, తడక సాయి కిరణ్, మారుతి,గంగెల్లి విజయ్, ఎల్పీ వెంకటేష్ సురభాక సురేష్ ,పుల్లూరి రాజు,పల్నాటి మహేష్,పూజారి విష్ణు, మబ్బు నవీన్, కందకట్ల సాంబయ్య, బందేల సారయ్య. ఎల్పీ రాంబాబు బందెల తిరుపతి పాల్గొన్నారు .

# నందిగామ లో రాష్ట్ర ఓబీసీ సంక్షమ సంఘం తరపున సావిత్రిబాయి పూలే కు ఘన నివాళులు

మేకార్తి దినపత్రిక
భారత తొలి మహిళ ఉపాధ్యాయురాలు 195వ సావిత్రిబాయి పూలే జయంతి కార్యక్రమాన్ని ఎన్టీఆర్ జిల్లా నందిగామ పట్టణం నెహ్రూ నగర్ స్థానిక ఒక కార్యాలయం నందు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఓబీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ పాల్గొని కార్యాలయంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే స్ఫూర్తిని తీసుకొని ఆమె ఆశయాలను కొనసాగించాలని కోరారు పూలే జీవితం దేశంలోని మహిళలకు స్ఫూర్తి దాయకమని ఆమె



సేవలకు గుర్తింపుగా కేంద్ర ప్రభుత్వం భారత రత్న ప్రకటించాలని అఖిల భారత ఓబీసీ సంక్షమ సంఘం జాతీయ అధ్యక్షులు అంగిరేకుల వరప్రసాద్ యాదవ్ ప్రధాని నరేంద్ర మోడీ కి విజ్ఞప్తి చేశారు అఖిల భారత ఓబీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చాట పర్తి పోసి బాబు మాట్లాడుతూ విద్య ద్వారా నే సామాజిక అసమానతలు అదిగ మించ వచ్చునని మహాత్మా జ్యోతిభా పూలే భావించి తన సతీమణి సావిత్రి బాయి పూలే ని విద్యా వంతురాలి గా తీర్చిదిద్దారని, తన భర్త పూలే చూపిన మార్గంలో నడుస్తూ అనేక స్లంక్లిష్ట పరిస్థితుల ను అధిగమించి బాలికల విద్య అభ్యున్నతి కి సావిత్రి బాయి పూలే జీవితాంతము కృషి చేశారని చాట పర్తి పోసి బాబు శ్లాఘించారు ఓబీసీ రాష్ట్ర మహిళా ప్రధాన కార్యదర్శి దేవరకొండ రమాదేవి మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే 195 వ జయంతి సందర్భంగా సావిత్రి బాయి పూలే ఆశయాల సాధన దిశగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని సమాజంలో స్త్రీ జాతి మొత్తం సావిత్రిబాయి పూలే ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని అన్నారు అనంతరం వరప్రసాద్ యాదవ్ మాట్లాడుతూ నా దగ్గర ఉన్నాయి సావిత్రిబాయి పూలేకి భారత రత్న ప్రకటించాలని ప్రధాని మోడీకి వరప్రసాద్ యాదవ్ విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమం లో మురుమూరి శివ బుర్రా వెంకటరావు బీజేపీ సైదా కురగంటి హనుమంతరావు కట్టుకూరి సుందరరావు షేక్ శుభానీ షేక్. మస్తాన్ పఠాన్ కుంచపు లక్ష్మణ్ పాస్తా యేసు నాగలక్ష్మ భవాని జెట్టిబోయిన గౌరీ శంకర్ కే. ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు

# తడుక శ్రీనివాస్ గౌడ్ ను పరామర్శించిన, బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్



మేకార్తి దినపత్రిక
నర్సంపేట మండలం రాజీపేట గ్రామానికి చెందిన తడుక శ్రీనివాస్ గౌడ్ తన రోజువారీ గీత వృత్తిలో భాగంగా శుక్రవారం సాయంత్రం సుమారు 6గంటల సమయంలో తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో ప్రమాదవశాత్తు జారీ కింద పడడంతో తోటి గీత కార్మికులు చికిత్స నిమిత్తం నర్సంపేటకు తరలించిన శ్రీనివాస్ గౌడ్ ను బీసీ సంక్షమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షులు మరియు నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జ్ డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ పరామర్శించారు.ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ రోజువారీ వృత్తిలో భాగంగా కల్లు గీత కార్మికుడు ప్రమాదవశాత్తు తాడిచెట్టు ఎక్కుతున్న క్రమంలో జారీ కింద పడడంతో ఎడమ కాలు తొంటి భాగంలో బోక్క విరగి తీవ్ర గాయాలపాలైన శ్రీనివాస్ గౌడ్ కు ఆపరేషన్ చేయడం జరిగిందన్నారు. కావున శ్రీనివాస్ వైద్య ఖర్చుల నిమిత్తం ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించాలని అదే విధంగా ఎక్స్ గ్రేషియా అందించి ఆదుకోవాలని డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా బీసీ కులాలకు చెందిన వారు తమ జీవనాధారం కోసం నిరంతరం కుల వృత్తులు చేసుకుని జీవనం కొనసాగిస్తున్న వారికి అనుకోకుండా జరిగే ప్రమాదాలకు గురైన ప్రతి ఒక్కరికీ ఆ ఆసుపత్రి ఖర్చుల నిమిత్తం తక్షణ సహాయం చేసి ఆదుకునే విధంగా ప్రభుత్వం కృషి చేయాలని డ్యాగల శ్రీనివాస్ కోరారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం, ముదిరాజ్ సంఘం మండల నాయకులు నూనె నర్సయ్య ముదిరాజ్, బీసీ సంఘం పట్టణ నాయకులు శీరంశెట్టి రాజేందర్ పెరక, మారపాక రమేష్, నూనె రంజిత్ తదితరులు పాల్గొన్నారు.


# బాలమిత్రుడు మరణం కుటుంబానికి లక్ష రూపాయల సహాయం అందించిన స్నేహితులు

మేకార్తి దినపత్రిక
పెబ్బేరు మండలం వైశాఖపూర్ గ్రామానికి చెందిన తోటి బాల్య మిత్రుడు ర్రా.భరత్ కుటుంబనికి 106500 ఆర్థిక సహాయం అందజేసిన 2011-2012 రాజ బ్యాచ్ తోటి మిత్రులు శ్రీ రాఘవేంద్ర విద్యా నిలయం పెబ్బేరు 2011-12 బ్యాచ్ ఫ్రెండ్స్ గతంలో ట్రాక్టర్ ప్రమాదంలో చనిపోయిన భరత్ కుటుంబానికి ఆర్థికంగా భరోసా ఇచ్చి ఒక లక్ష ఆరు వెయ్యిల అయిదు వందల రూపాయలు వారి కుటుంబంలోని వారి భార్యా(శిరీష) పిల్లలకు మరియు తల్లిదండ్రులకు వారి స్నేహితులు అందజేశారు వారి తోటి మిత్రుడు ఇంత చిన్నతనంలో చనిపోవడం బాధాకరంగా ఉందని వారి స్నేహితులు బాధపడుతూ వారి కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చి స్నేహితులందరూ కలిసి తమకు తోచినంత సహాయంగాఆర్థికంగా సహాయం అందించారు.కార్యక్రమంలో జక్కుల రాఘవేందర్,కుర్వ కేశవులు, వెంకటేష్, మహేష్, భాస్కర్, చెన్నరాయుడు, కురుమూర్తి, రాము, గణేష్, శివ, సత్తి ఫ్రెండ్స్ తదితరులు పాల్గొన్నారు



# కరాటే బెల్ట్ సాధించిన విద్యార్థులు సన్మానించిన ఎస్సై హిమబిందు

మేకార్తి దినపత్రిక



ఉమ్మడి పెబ్బేరు మండలానికి చెందిన మాస్టర్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్ టెస్ట్ లో ఆదివారం సుమన్ సుటోకన్ కరాటే అకాడమీ ఆధ్వర్యంలో బెల్ట్ గ్రీటింగ్ టెస్టులు నిర్వహించారు. ఇందులో బాల,బాలికలను విభాగంలో నయన,సాయి సుజన్,రోహిత్ నాయక్,నిత్యశ్రీ సిద్దార్థ, శ్రీధర్,జశ్విత,సాత్విక,దర్శిక, జతిన్,కలర్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించారని బ్లాక్ బెల్ట్ విభాగంలో రంగస్వామి,ధనుష్ కు కన్ఫర్మేషన్ బ్లాక్ బెల్ట్ లో ఉత్తీర్ణత సాధించిన వారికి శ్రీరంగాపురం ఎస్ఐ. హిమబిందు బెల్టులు అందజేశారని కరాటే ఇన్స్ట్రక్టర్ భీష్మనాథ్ సన్మానించి కు.1000 తీం నగదు రివార్డును అందజేశారని.ఈ కార్యక్రమంలో బ్లాక్ బెల్ట్,జోషిక వేదవతి,గౌతం,జ్ఞానేశ్వర్,తస్విన్ పాల్గొన్నారు అని కరాటే మాస్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# మానవత్వం చాటుకున్న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అన్న



మేకార్తి దినపత్రిక
ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం గువ్వలగూడెం ప్రాంతంలో జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఒక శునకాన్ని గమనించిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ వెంటనే తన వాహనాన్ని ఆపి శునకాన్ని రహదారి పక్కకు తీసుకెళ్లి ఆహారం అందించారు అనంతరం స్థానిక పశు వైద్యాధికారికి సమాచారం అందించి చికిత్సకు ఏర్పాట్లు చేశారు ఈ ఘటనలో పద్మశ్రీ మందకృష్ణ మాదిగ మానవత్వం దయగుణాన్ని పలువురు ప్రశంసిస్తూ ఆయనను అభినందించారు

# పేకాట స్థావరం పై మెరుపు దాడి పేకాట రాయుళ్లను అరెస్టు చేసిన వి ఎం బంజర్ ఎస్ ఐ కె వెంకటేష్

మేకార్తి దినపత్రిక
పెనుబల్లి మండలం గ్రామ శివారు సీతారామపురం వద్ద మామిడి తోటలో కొంతమంది వ్యక్తులు పేకాట ఆడుతున్నారని సమాచారం రాగా ఎస్ ఐ వెంకటేష్ తన సిబ్బందితో మామిడి తోటకు వెళ్లి అక్కడ పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను అదుపులోకి తీసుకొని వారి వద్ద నుండి ఒక ఒక మోటార్ సైకిల్ 3200 నగదు మరియు 52 పేక ముక్కలను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని పోలీస్ స్టేషన్కు తీసుకువచ్చి సదరు ముద్దాయిలపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు






## ఫ్లాపులతో కొట్టుమిట్టాడుతున్న మృణాల్..

# బుట్ట సర్దాల్సిందేనా?

హిందీ టీవీ సీరియల్ నటిగా కెరియర్ ఆరంభించి, ఆ తర్వాత నటిగా గుర్తింపు సొంతం చేసుకుంది మృణాల్ ఠాకూర్. తెలుగులో హను రాఘవపూడి దర్శకత్వంలో.. మలయాళ స్టార్ హీరో దుల్కర్ సల్మాన్ ప్రధాన పాత్రలో నేరుగా తెలుగులో నటించిన తొలి చిత్రం సీతారామం. ఈ సినిమాలో సీత పాత్రలో చాలా అద్భుతంగా ఒదిగిపోయి నటించింది మృణాల్ ఠాకూర్. తెలుగులో మొదటి సినిమానే అయినా.. ఆ సినిమాలోని పాత్రతో తెలుగువారి హృదయాలను దోచుకుంది.పైగా తెలుగు ఆడియన్స్ ఈమెను ఓన్ చేసుకున్నారు. తర్వాత నాచురల్ స్టార్ నాని హీరోగా నటించిన హాయ్ నాన్న సినిమాలో కూడా నటించి మరో విజయాన్ని తన ఖాతాలో వేసుకుంది.ఆ తర్వాత విజయ్ దేవరకొండ హీరోగా వచ్చిన ది ఫ్యామిలీ స్టార్ సినిమాలో కూడా కథానాయికగా నటించింది కానీ ఈ సినిమా పెద్దగా వర్కౌట్ కాలేదు. ఇక ఈ సినిమా తర్వాత ఈమెకు తెలుగులో అవకాశాలు రాలేదు. పైగా దాదాపు ఐదు సంవత్సరాల సినీ కెరియర్లో రెండు చిత్రాలు తప్ప మరో సినిమా ఈమెకు విజయాన్ని అందించలేదు. అటు కథానాయికగా ఎదిగిన బాలీవుడ్ లో కూడా వరుసగా ఎదురు దెబ్బలు తగులుతూనే వచ్చాయి. 2019లో హృతిక్ రోషన్ హీరోగా నటించిన సూపర్ 30 సినిమాతో మంచి బ్రేక్ అందుకున్న ఈమె.. ఆ తర్వాత ఒక్క సినిమాతో కూడా సక్సెస్ అందుకోలేకపోయింది.సూపర్ 30 తరువాత బాలీవుడ్ లో తూఫాన్, బాట్లా హౌస్, జెర్సీ, సెల్ఫీ, గుమ్రా, ఆంఖ్ మిచోలి, పిప్పా ఇలా పలు చిత్రాలు చేసింది. కానీ వరుస పరాజయాలే పలకరించాయి. ఇక ఇప్పుడు సన్నాఫ్ సర్దార్ 2లో కూడా నటించింది. అజయ్ దేవగన్ హీరోగా నటించిన ఈ సినిమా కూడా గత శుక్రవారం ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు ప్రీ రిలీజ్ బస్ పెద్దగా లేకపోవడం వల్ల ఓపెనింగ్స్ రాలేదు. టికెట్ పై 50% ఆఫర్ పెట్టినా కూడా తొలిరోజు థియేటర్లలో జనం కనిపించకపోవడం, పైగా డివైడ్ టాక్ రావడంతో కలెక్షన్లు కూడా సాధించలేకపోయింది. దాంతో వారంలోపే డిజాస్టర్ మూవీగా తేలిపోయింది ఈ సినిమా.ప్రస్తుతం ఈమె ఆశలన్నీ అడివి శేష్ హీరోగా నటిస్తున్న డెకాయిట్ సినిమాపైనే ఉన్నాయి. సాధారణంగా అడివి శేష్ సినిమాలు అంటే మంచి కంటెంట్ తో వస్తాయని అందరికీ తెలిసిందే. ఇప్పటికే ఆయన నుంచి వచ్చిన గూఢచారి , హిట్ 2 వంటి చిత్రాలు భారీ విజయాన్ని సొంతం చేసుకున్నాయి. ఇప్పుడు డెకాయిట్ సినిమాతో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. మొదట ఈ సినిమాలో శృతిహాసన్ కథానాయికగా ఎంపిక అయ్యి.. కొంత భాగం షూటింగ్ కూడా పూర్తి చేశారు. కాకపోతే శృతిహాసన్ వరుస సినిమాల బిజీ షెడ్యూల్స్ కారణంగా ఈ సినిమాకి డేట్ కేటాయించలేకపోయింది. ఫలితంగా సినిమా నుండీ తప్పుకుందని అడివి శేషు ఒక ఇంటర్వ్యూలో తెలియజేశారు. ఇప్పుడు ఆ ఛాన్స్ మృణాల్ ఠాకూర్ కి వచ్చింది. మరి ఈ సినిమాతో నైనా కం బ్యాక్ ఇస్తుందా? ఒకవేళ ఈ సినిమా బెడిసి కొడితే ఇక బుట్ట సర్దాల్సిందేనా ? అనే అనుమానాలు కూడా ఫిలిం ఇండస్ట్రీలో వినిపిస్తున్నాయి. మరి ఈ ఒక్క సినిమాపై ఆశలు పెట్టుకున్న మృణాల్ కి ఎలాంటి ఫలితం లభిస్తుందో చూడాలి.

## ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం 'విశ్వంభర'కు శాపంగా!




సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి. ఇరాన్ -ఇజ్రాయెల్ యుద్ధం విశ్వంభరకు శాపంగా మారిందా? మెగాస్టార్ సినిమా విడుదల వాయిదాకు ఈ వార్ ప్రధాన కారణమా? అంటే అవుననే విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. చిరంజీవి కథనా యకుడిగా వశిష్ట దర్శకత్వంలో విశ్వంభర రెండేళ్ల క్రితం ప్రారంభమైంది. కానీ ఇంత వరకూ ఆ సినిమా రిలీజ్ అయింది లేదు. సంక్రాంతి కానుకగా రిలీజ్ అవుతుందని ప్రచారం జరిగింది. కానీ అది సాధ్య పడలేదు. ఆ తర్వాత వేసవి సహా పలు మాసాలు రిలీజ్ పరంగా తెరపైకి వచ్చాయి.ఇదా అసలు కారణం: కానీ అదంతా ప్రచారం వరకే పరిమితమైంది. ఆ తర్వాత కొన్ని రోజులకు సోషియా ఫాంటసీ సినిమా కావడంతో సీజీ , వీఎఫ్ ఎక్స్ పనుల కారణంగా రిలీజ్ ఆలస్యమవుతోంది? అన్న అసలు కారణంగా తెరపైకి వచ్చింది. సాధారణంగా టెక్నికల్ అంశాలున్న సినిమా రిలీజ్ కు సమయం ఎక్కువగానే పడుతుంది. రెగ్యులర్ సినిమాల్లా వీటిని రిలీజ్ చేయడం సాధ్యపడదు. వర్క్ అంతా పర్ఫెక్ట్ గా ఉండాలి. ఔట్ పుట్ విషయంలో పూర్తి సంతృప్తి ఉండాలి. అప్పుడే రిలీజ్ కు ఛాన్స్ ఉంటుంది. అడుగడుగునా అవరోధాలు: ఈ విషయంలో దర్శకుడు వశిష్ట మరింత శ్రద్ధగా పని చేస్తున్నారు. అన్నయ్య నమ్మి ఇచ్చిన అవకాశాన్ని నిలబెట్టుకోవాలని శక్తి వంచన లేకుండా శ్రమిస్తున్నారు. అయితే తానెంత శ్రమించినా దైవం కూడా ఓ చిన్న చూపు చూడాలి. కానీ ఈ విషయంలో వశిష్టకు అవరోధాలు తప్పడం లేదు. ఈ సినిమాకు సంబం ధించిన సీజీ, వీఎఫ్ ఎక్స్ పనులు చాలా కంపెనీలకు ఇచ్చారు. రకరకాల కంపెనీలు వివిధ అంశాలపై పని చేస్తున్నాయి. దీనిలో భాగంగా ప్రధాన బాధ్యతలు ఇరాన్ కు చెందిన ఓ ప్రఖ్యాత కంపెనీకి అప్ప గించారు. మరో పాట పెండింగ్ లో: కానీ అదే సమయంలో ఇరాన్ -ఇజ్రాయెల్ మధ్య యుద్ధం మొదలవడంతో ఎక్కడి పనులు అక్కడే నిలిచి పోయాయి. ఆ కారణంగా నాలుగు నెలల సమయం వృద్ధాగా పోయింది. దాంతో పాటు డబ్బు కూడా వృధా ఖర్చుగా మారింది. ఆ తర్వాత అవే పనులు కెనడాకు చెందిన మరో కంపెనీకి అప్పగించారుట. ప్రస్తుతం సీజీ పనులు కెనడా లో జరుగుతున్నట్లు వశిష్ట తెలిపారు. అలాగే సినిమాకు సంబంధించి మరో పాట చిత్రీ కరించాల్సి ఉందిట. ఆ పాట ఈనెల 25 నుంచి చిత్రీకరించనున్నారు. కొంత ప్యాచ్ వర్క్ కూడా పూర్తి చేయ ల్సి ఉందిట. ఇవన్నీ పూర్తయిన తర్వాత ఫైనల్ ఔట్ పుట్ చూసుకున్న అనంతరమే రిలీజ్ తేదీని పక్కాగా ప్రకటించే అవకాశం ఉందని వశిష్ట మాటల్ని బట్టి తెలుస్తోంది.

## ప్రపంచ రికార్డ్ బ్రేక్ చేసిన దీపిక.. ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డ్!



ఈ మధ్యకాలంలో ఇండస్ట్రీలోకి అడుగుపెట్టే కొత్తవాళ్లను మొదలుకొని సీనియర్ స్టార్ సెలబ్రిటీల వరకు చాలామంది సోషల్ మీడియాలో యాక్టివ్ గా ఉంటున్న విషయం తెలిసిందే. ముఖ్యంగా ఈ సోషల్ మీడియా ఖాతాల ద్వారా తమకు సంబంధించిన ప్రతి విషయాన్ని అభిమానులతో పంచుకుంటున్నారు. అలాగే ప్రమోషనల్ వీడియోలు కూడా షేర్ చేస్తూ.. ఒకవైపు ఆర్థికంగా ఎదుగుతూనే.. మరొకవైపు అరుదైన రికార్డులు కూడా క్రియేట్ చేస్తూ అందరిని ఆశ్చర్యపరుస్తున్నారు. ఇప్పుడు ఈ జాబితాలోకి బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే కూడా చేరిపోయింది. ఈమె చేసిన ఒక్క రీల్ ఏకంగా ప్రపంచ స్థాయి రికార్డును బ్రేక్ చేయడమే కాకుండా ఇన్‌స్టాగ్రామ్‌లో అరుదైన రికార్డు అందుకుంది దీపిక పదుకొనే.అసలు విషయంలోకి వెళ్తే.. తాజాగా దీపికా పదుకొనే హిల్టన్ అనే హోటల్ యాడ్ కోసం పనిచేసింది. ఈ యాడ్ కు సంబంధించిన వీడియోని ఆమె తన సోషల్ మీడియా ఖాతా ఇన్‌స్టాగ్రామ్‌లో పంచుకుంది. అయితే ఈ రీల్ షేర్ చేసిన 8 వారాలలోనే.. ఏకంగా 1.90 బిలియన్ల(190 కోట్ల )వ్యూస్ వచ్చాయి. దీంతో ఇది ప్రపంచంలోనే అత్యధిక వ్యూస్ రాబట్టిన రీల్ గా రికార్డ్ సృష్టించింది. అయితే ఇప్పటివరకు ఈ రికార్డు హార్దిక్ పాండ్య (1.6 బిలియన్లు)పై ఉండేది ఇప్పుడు ఆ రికార్డును దీపికా పదుకొనే బ్రేక్ చేసింది. ఇకపోతే దీపిక పదుకొనేకి ఇన్‌స్టాగ్రామ్‌లో సుమారుగా 80 మిలియన్ల ఫాలోవర్స్ ఉన్నారు.ఇదిలా ఉండగా మరోవైపు ఈ అరుదైన రికార్డును అందుకోవడంతో దీపికాపై అభిమానులు ప్రశంసలు కురిపిస్తున్నారు. అందులో భాగంగానే కొంతమంది ఫాలోవర్స్ తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఒక నెలలో రెండు బిలియన్ వీక్షణలు సాధించడం మామూలు విషయం కాదు అని ఒక నెటిజన్ కామెంట్ చేస్తే.. మరొక నెటిజన్ 1.9 బిలియన్ అంటే ఎంత? నేను మొదటిసారి బిలియన్ వీక్షణాలను చూశాను అంటూ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. ఇంకొక అభిమాని ఇది కేవలం ఒక ఆడ్ మాత్రమే.. ఇక మీరే ఊహించండి.. ఒక ప్రకటనకే దీపిక ఇంత వైరల్ అయింది అంటే.. ఆమె నిజంగా ఎంత ఐకానిక్ అని ఆలోచించండి అంటూ.. ఇలా ఎవరికి వారు తమ అభిప్రాయాలను పంచుకుంటున్నారు.

## తెలుగు సినిమాలో జాక్వెలిన్, ట్విస్ట్ ఏంటంటే..!



శ్రీలంక బ్యూటీ అయినప్పటికీ జాక్వెలిన్ ఫెర్నాండెజ్‌కి ఇండియాలో మంచి ఫాలోయింగ్ దక్కింది. దశాబ్ద కాలంగా బాలీవుడ్‌లో తెగ సందడి చేస్తూనే ఉంది. రియాల్టీ షో లు, స్టేజ్ షోలు, సినిమాలు ఇలా చెప్పుకుంటూ పోతే జాక్వెలిన్ ఇండియన్ ప్రేక్షకుల కోసం చాలానే చేసింది. సిడ్నీ విశ్వ విద్యాలయం నుంచి మాస్ కమ్యూనికేషన్స్‌లో పట్టా తీసుకున్న జాక్వెలిన్ శ్రీలంకలో మొదట టెలివిజన్ రిపోర్టర్‌గా పని చేసింది. ఆ తర్వాత మోడల్‌గా మారి, 2006లో మిస్ యూనివర్స్ శ్రీలంక కిరీటాన్ని గెలుచుకోవడం ద్వారా ఆమె కెరీర్ మొత్తం మారింది. 2006లో మిస్ యూనివర్స్ కి గాను లంక నుంచి ప్రాతినిధ్యం వహించడం ద్వారా ప్రపంచం దృష్టిని ఆకర్షించింది.2009లో ఇండియాలో మోడల్‌గా జాక్వెలిన్ కెరీర్‌ను ఆరంభించింది. అప్పటి నుంచి వెనక్కి తిరిగి చూసుకోకుండా భారీ విజయాలను దక్కించుకుంది. 2011లో మర్డర్ 2 లో మంచి పాత్రను చేయడం ద్వారా ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించింది. హౌస్‌ఫుల్ 2 సినిమాతో 2012లో సూపర్ హిట్‌ను దక్కించుకోవడంతో పాటు, కమర్షియల్‌గా పెద్ద హీరోయిన్ అనే పేరును సొంతం చేసుకుంది. రేస్ 2 లో గ్లామర్ డాల్‌గా, కిక్ లో మంచి నటిగానూ మెప్పించింది. బాలీవుడ్‌లోనే కాకుండా సౌత్‌లోనూ ఈమె నటిగా మెప్పించింది. విక్రాంత్ రోనా సినిమాతో కన్నడ ప్రేక్షకులతో పాటు అన్ని భాషల ప్రేక్షకులను మెప్పించింది. జాక్వెలిన్ ఐటెం సాంగ్స్‌కి పెట్టింది పేరు అనే విషయం తెల్సిందే. ఆ మధ్య పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమాలో ముఖ్య పాత్రను జాక్వెలిన్ తో చేయించేందుకు చర్చలు జరుగుతున్నాయి అంటూ వార్తలు వచ్చాయి.కొన్ని కారణాల వల్ల పవన్ మూవీ వీరమల్లులో నటించే అవకాశం దక్కలేదు. బాలీవుడ్‌లో ఈ ఏడాది ఇప్పటికే మూడు సినిమాలతో ప్రేక్షకుల ముందుకు వచ్చిన జాక్వెలిన్ చేతిలో మరో రెండు మూడు సినిమాలు సైతం ఉన్నాయి.

## తారక్ లైనప్ అంతా గజిబిజీ..

# వార్ 2 తర్వాత ఏంటి



వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. జూనియర్ ఎన్టీఆర్ ప్రస్తుతం చేతినిండా సినిమాలతో బిజీ బిజీగా ఉన్నారు. వరుస సినిమాలు లైన్ లో పెట్టిన ఆయన.. ప్రస్తుతం ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న డ్రాగన్ సినిమా షూటింగ్ లో ఉన్నారు. ఇక త్వరలోనే ఆయన లీడ్ రోల్ లో నటించిన బాలీవుడ్ సినిమా వార్ 2 ప్రమోషన్ లను కూడా ప్రారంభించనున్నారు. ఈ రెండు ప్రాజెక్ట్ లు మినహాయిస్తే, ఎన్టీఆర్ కు ఇంకా క్రేజీ లైనప్ ఉంది. కానీ ఇందులో ఏది ముందుగా పట్టాలెక్కిస్తారా అనేది కన్ ఫ్యూజన్ గా ఉంది. ఏది ముందు సెట్స్ మీదకు వెళ్తుందో అర్థం కావడం లేదు. ఈ క్రమంలోనే తారక్ త్వరలోనే వార్ 2 సినిమా ప్రమోషన్స్ లో పాల్గొంటారు. ఈ ప్రమోషన్స్ లో ఆయన లైనప్ గురించి ఏమైనా క్లూ ఇస్తారా చూడాలి.అయితే వార్ 2 ప్రమోషన్ లో భాగంగా తారక్ పాల్గొనే ప్రెస్ మీట్ లలో ఆయనకు లైనప్ గురించి అనేక ప్రశ్నలు ఎదురయ్యే ఛాన్స్ ఉంది. తారక్ ను దేవర 2తో పాటు అతని ఇతర చిత్రాల గురించి అడగవచ్చు. అయితే దేవర 2 ఇప్పటికే కన్ఫార్మ్ అయ్యింది. దర్శకుడు కొరటాల శివ కూడా స్క్రిప్ట్ పై పని చేస్తున్నట్లు సమాచారం. దీనితోపాటు త్రివిక్రమ్ శ్రీనివాస్ దర్శకత్వంలో మురుగన్ అనే మైథలాజికల్ సినిమాకు కూడా ఎన్టీఆర్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. ఆయన ప్రాజెక్టుల్లో ఈ సంవత్సరం చివరి నాటికి ప్రశాంత్ నీల్ చిత్రాన్ని కంప్లీట్ చేయాలని ఎన్టీఆర్ టార్గెట్ గా పెట్టుకున్నారు. తర్వాత దేవర 2 సినిమాను ప్రారంభించి, ఆపై త్రివిక్రమ్ సినిమాపై దృష్టి పెడతారని తెలుస్తోంది. అయితే ఇక్కడ త్రివిక్రమ్ సినిమా గురించి స్పష్టత లేదు. మరోవైపు తారక్.. జైలర్ ఫేమ్ దర్శకుడు నెల్సన్ తో ఓ సినిమా చేయనున్నారని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్. ఇవే కాకుండా అమరన్ దర్శకుడితోనూ చర్చలు జరుగుతున్నట్లు సమాచారం. అలాగే వార్ 2 రిలీజ్ తర్వాత, ఎన్టీఆర్ కు బాలీవుడ్ నుండి కూడా మరికొన్ని ఆఫర్లు రావొచ్చు. కాబట్టి, అతను తన తదుపరి ప్రాజెక్టులపై జాగ్రత్తగా ముందుకెళ్లాల్సి ఉంటుంది. ఏదైమైనా వార్ 2 ప్రమోషన్ల సమయంలో తారక్ అప్ కమింగ్ ప్రాజెక్టులపై ఓ క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది.

## త్రిబంధారి బర్బరిక్ వచ్చేస్తోంది.. గెట్ రెడీ!




తెలుగు చిత్ర పరిశ్రమలో భిన్నమైన కథాంశాలతో, విభిన్నమైన ప్రెజెంటేషన్‌తో ప్రేక్షకుల మదిలో నిలిచే సినిమాలు అప్పుడప్పుడూ వస్తుంటాయి. అలాంటి కంటెంట్ ఓరియెంటెడ్ సినిమాల్లో తాజాగా మంచి హైప్ సంపాదించుకుంటున్న చిత్రం త్రిబంధారి బర్బరిక్. మొదటి గ్లింప్స్ నుంచే ఈ సినిమాకు సూపర్ రెస్పాన్స్ వస్తోంది. ముఖ్యంగా సత్యరాజ్ లాంటి లెజెండరీ యాక్టర్ ప్రధాన పాత్రలో నటించడం సినిమాపై అంచనాలు పెంచింది. బాహుబలి లో కట్టప్పగా అందరినీ మెప్పించిన సత్యరాజ్, ఈసారి బర్బరిక్ పాత్రతో మరోసారి ప్రేక్షకులను ఆకట్టుకోబోతున్నారు. చిత్ర యూనిట్ విడుదల చేసిన పోస్టర్లు, టీజర్, పాటలు ప్రతిదీ కూడా మంచి ఆదరణ తెచ్చుకుంటున్నాయి. ఇటీవల విడుదలైన స్పెషల్ సాంగ్ కూడా సోషల్ మీడియాలో వైరల్ అయింది. ఈ పాటలో ఉదయ భాను గ్లామర్ లుక్, రాహుల్ సిప్లిగుంజ్ వాయిస్, ఇన్ఫ్యూషన్ బ్యాండ్ మ్యూజిక్‌తో పాటకు అదనపు ఆకర్షణ వచ్చింది. ఈ స్పెషల్ నెంబర్ సినిమాపై మరింత హైప్ ను తీసుకువచ్చింది.ఇలాంటి బజ్ మధ్య, మేకర్స్ సినిమాను ఆగస్టు 22న గ్రాండ్ గా విడుదల చేయబోతున్నట్లు అధికారికంగా ప్రకటించారు. ఇంకొద్ది రోజుల్లో సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకువస్తున్నందున ప్రమోషన్లను వేగవంతం చేయబోతున్నామని నిర్మాతలు చెబుతున్నారు. ఇప్పటికే విడుదలైన ప్రోమో తో ప్రేక్షకుల్లో ఆసక్తి పెరగడంతో, సినిమా విడుదల కోసం ఫ్యాన్స్ ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. మరికొన్ని డేస్ లోనే కొత్త అప్‌డేట్స్ అందించబోతున్నారని సమాచారం.త్రిబంధారి బర్బరిక్ సినిమాలో ప్రముఖ నటులు సత్యరాజ్, సత్యం రాజేష్, వశిష్ట ఎన్ సింహా, సాంచి రాయ్, ఉదయ భాను, క్రాంతి కిరణ్, వీటీవీ గణేశ్, మొట్టా రాజేంద్రన్, మేఘనా తదితరులు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ముఖ్యంగా ఈ సినిమాలో ఉదయ భాను నెగిటివ్ షేడ్స్ ఉన్న పాత్రలో కనిపించబోతుండడం ప్రేక్షకులకు కొత్త అనుభూతిని ఇచ్చేలా ఉంది. ఆమె క్యారెక్టర్ స్టోరీలో మరింత థ్రిల్ కలిగించనుందని యూనిట్ చెబుతోంది. ఈ సినిమాకు కథ, దర్శకత్వ బాధ్యతలు మోహన్ శ్రీవత్స వహించారు. విజయ్‌పాల్ రెడ్డి ఆదిధాల నిర్మాణంలో వనర సెల్యులోయిడ్ బ్యానర్ పై తెరకెక్కింది. మారుతి టీమ్ ప్రొడక్ట్‌గా ఇది ప్రెజెంట్ అవుతోంది.

PRINTED,PUBLISHED & OWNED BY MEKARTHI SRINIVAS, Printed at SUNDAY PRINTING PRESS, H.No. 3-4297, SARASWATHI COMPLEX,SVN COLONY GUNTUR,ANDHRA PRADESH-522006.& Published from H.No. 12-166, RAJIV NAGAR,MUSTABAD, RAJANNA SIRICILLA DISTRICT-505404 TELANAGNA,.
RNI No.TGTEL /25/A2356,Editor : MEKARTHI SRINIVAS, Cell: 9014726022.e-mail: MEKARTHI DINAPATRIKA@gmail.com